

నగరానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

గోపాలపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి):
కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం రాత్రి విశాఖ విచ్చేశారు. ఢిల్లీ నుంచి రాత్రి తొమ్మిది గంటలకు నగరానికి చేరుకున్న ఆమెకు విమానాశ్రయంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ, పలువురు బీజేపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం మధ్యాహ్నం నోవాటెల్‌లో జరిగే పోస్ట్ బడ్జెట్ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పాల్గొంటారు.

18న జీవీఎంసీ బడ్జెట్ సమావేశం?

- రూ.4,554.27 కోట్లతో రూపకల్పన
- 21న నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి):
మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) బడ్జెట్ సమావేశం ఈనెల 18వ తేదీన నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లుచేస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.4,554.27 కోట్ల అంచనా వ్యయంతో అధికారులు ముసాయిదా బడ్జెట్ రూపొందించగా, దానిని స్టాండింగ్ కమిటీ జనవరిలో ఆమోదించింది. ఆ తర్వాత కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించాల్సి ఉంది. అయితే అదే సమయంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు బదిలీ కావడంతో బడ్జెట్ సమావేశం నిర్వహణకు అవకాశం లేకుండా పోయింది. ఇన్‌చార్జి కమిషనర్‌గా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించడంతో ఆయన ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అంతలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. కోడ్ అమలులో ఉండగా బడ్జెట్ సమావేశం నిర్వహణకు వీల్లేకపోవడంతో అధికారులు మిన్నకుండిపోయారు. మంగళవారంతో ఎన్నికల కోడ్ ముగియడంతో బడ్జెట్ సమావేశం ఏర్పాటుపై అధికారులు దృష్టిసారించారు. ఈ నెలాఖరులోగా బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించి, ప్రభుత్వానికి సమాచారం అందించాల్సి ఉంది. ఇదే అంశంపై ఇన్‌చార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్న కలెక్టర్ ... మిగతా 6వ పేజీలో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (గురు) 6.07
సహరి (శుక్ర) 4.54



ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

బుధవారం అర్ధరాత్రి నగరానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎయిర్‌పోర్టులో సాదర స్వాగతం లభించింది. ఎంపీ శ్రీభరత్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, ఎన్టీఆర్ ఆరోగ్య ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, కలెక్టర్, సీపీ, జేసీ తదితరులు స్వాగతం పలికారు.
- వార్త మెయిన్ 3లో



కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్

దయాల్‌నగర్‌లో గూండారాజ్

వైసీపీ నేత కుమారుడి దందా



వైసీపీ నేత కుమారుడికి డబ్బులు ఇవ్వకపోవడంతో ఇటీవల అధికారులు కూల్చేసిన ఇల్లు

- కొండపోరంబోకు భూమిలో ఇల్లు కట్టుకోవాలంటే ఆయనకు కప్పం కట్టాల్సిందే
- గృహ ప్రవేశం చేసే సమయంలో మరొకసారి...
- ఎవరైనా నిరాకరిస్తే ఇంటికి పిలిచి గంటల తరబడి నిర్బంధం
- కొమ్ముకాస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు
- బెంబేలెత్తిపోతున్న బాధితులు
- గత నాలుగేళ్లలో రూ.పది కోట్లు వసూలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)
అక్కడ ఆయన మాటే శాసనం. ఎవరైనా ఇల్లు కట్టుకోవాలన్నా ముందుగా ఆయన్ను కలవాల్సిందే. స్థల విస్తీర్ణాన్ని బట్టి కప్పం నిర్ణయిస్తారు. డబ్బులు ఎందుకివ్వాలని ఎవరైనా అడిగితే వారిని రోజంతా నిర్బంధిస్తారు. ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరోసారి కప్పం కట్టి గృహ ప్రవేశం చేసుకోవాలి. లేదంటే రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యక్షమై కొత్తగా నిర్మించిన ఇంటిని కూల్చేస్తారు. పోలీసులకు ఎవరైనా ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వెళ్లినా రోజులపాటు తిప్పించి విసిగిపోయేలా చేస్తారు. అధికారులు, పోలీసుల అండదండలతో అరాచకం సృష్టిస్తున్న ఆయనకు అందరూ హిట్లర్ అని పేరు పెట్టారు. గాజువాక నియోజకవర్గ పరిధిలోని దయాల్‌నగర్ ప్రాంతంలో ఐదేళ్లుగా వైసీపీ నేత కుమారుడు సాగిస్తున్న భూదందాపై కథనం...



సిద్దేశ్వరం కమ్యూనిటీహాల్ వద్ద నిర్మాణం. ఇందుకోసం రూ.పది లక్షలు వైసీపీ నేత కుమారుడుకి ఇచ్చినట్టు ప్రచారం

దయాళ్‌నగర్ సర్వే నంబర్ 43/1లో కొండ ఉంది. కొండతోపాటు కొండవాలు అంతా రెవెన్యూ రికార్డుల్లో కొండ పోరంబోకుగా నమోదై ఉంది. గాజువాక పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలకు అవసరమైన రాయి కోసం ఆ కొండను తవ్వుతుండేవారు. క్వారీపై ఆధారపడిన వారంతా కొండవాలుతోపాటు కొండపై షెడ్లు, పాకలు నిర్మించుకుని నివాసం ఉండసాగారు. కొండను పూర్తిగా తవ్వేయడంతో ... మిగతా 6వ పేజీలో

రిజిస్ట్రార్ కార్యాలయాలకు అద్దె కష్టాలు

ఇంచుమించు రెండేళ్లుగా పెండింగ్

- ఫిబ్రవరి నాటికి రూ.84 లక్షల బకాయి
- భవన యజమానుల ఒత్తిడి
- బకాయిలు క్లియర్ చేసి, అద్దె పెంచకపోతే ఖాళీ చేయాలంటూ నోటీసులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)
జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను శాశ్వత వసతి కొరత తీవ్రంగా వేధిస్తోంది. మొత్తం తొమ్మిది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, వాటిలో గాజువాక, భీమునిపట్నంలో మాత్రమే ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనాల్లో నడుస్తున్నాయి. మిగిలిన ఏడు...ఆనందపురం, ద్వారకానగర్, గోపాలపట్నం, మధురవాడ, పెందుర్తి, పెదగంట్యాడ, సూపర్ బజార్ కార్యాలయాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అలాగే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కూడా సిరిపురం వీఎంఆర్‌డీఏ ఉద్యోగ భవన్‌లో అద్దెకు తీసుకొని నిర్వహిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు బడ్జెట్ విడుదల చేయకపోవడం వల్ల ఇక్కడి అధికారులు అద్దె సకాలంలో చెల్లించలేకపోతున్నారు. నెలల తరబడి అద్దె ఇవ్వకపోవడంతో భవనాల యజమానులు కాళ్ల అరిగిపోయేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొన్నిచోట్ల ఏళ్లు గడుస్తున్నా అద్దె పెంచకపోవడంతో భవనాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తున్నారు. వేరే ప్రాంతానికి ... మిగతా 6వ పేజీలో



కార్యాలయాల వారీగా అద్దె బకాయిలు

కార్యాలయం పేరు	బకాయి పడిన కాలం	చెల్లించాల్సిన మొత్తం
1. ఆనందపురం	17 నెలలు	రూ.2.85 లక్షలు
2. ద్వారకానగర్	14 నెలలు	రూ.3.46 లక్షలు
3. గోపాలపట్నం	21 నెలలు	రూ.12 లక్షలు
4. మధురవాడ	23 నెలలు	రూ.5.61 లక్షలు
5. పెందుర్తి	19 నెలలు	రూ.9.23 లక్షలు
6. పెదగంట్యాడ	17 నెలలు	రూ.6.91 లక్షలు
7. సూపర్ బజారు	11 నెలలు	రూ.14.18 లక్షలు
8. జిల్లా రిజిస్ట్రార్	19 నెలలు	రూ.14.78 లక్షలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

- చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం



వాసుపల్లి యశ్వంత్ కుమార్ (ఫైల్‌ఫొటో)



గొడుగు సాయికుమార్ (ఫైల్‌ఫొటో)

కంచరపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి):
రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందారు. ఈ ఘటన మంగళవారం అర్ధరాత్రి దాటాక కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంచరపాలెం ప్రాంతంలోని తిక్కవానిపాలెం గ్రామానికి చెందిన వాసుపల్లి గోపి కుమారుడు యశ్వంత్ (21), గొడుగు అచ్చిరాజు కుమారుడు సాయికుమార్ (20) స్నేహితులు. వీరు మంగళవారం గ్రామంలో జరిగిన పైడితల్లమ్మ పరసలో ఉల్లాసంగా గడిపారు. అనంతరం రాత్రి 11.30 గంటల సమయంలో ఆర్కే బీచ్‌కు బైక్‌పై వెళ్లారు. తిరిగి ఒంటి గంట సమయంలో కంచరపాలెం వైపు వస్తుండగా ... మిగతా 6వ పేజీలో

కాంట్రాక్టు కార్మికుల కుదింపు!

ఉక్కు యాజమాన్యం కసరత్తు

- ప్రతి వంద మందిలో 30 మందిని తగ్గించాలని కాంట్రాక్టర్లపై ఒత్తిడి
- 7వ తేదీ డెడ్‌లైన్
- రోడ్డునపడనున్న 2,500 మంది...
- స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని కోరుతున్న సంఘాల నాయకులు



విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి):
స్టీల్‌ప్లాంటు యాజమాన్యం ఎలాగైనా సిబ్బందిని తగ్గించాలని కృతనిశ్చయంతో పావులు కదుపుతోంది. ఒకవైపు శాశ్వత ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుమారు 1,100 మందిని నెల రోజుల్లో సెటిల్‌మెంట్ చేసి పంపడానికి చర్యలు చేపట్టింది. మరోవైపు కాంట్రాక్టు కార్మికులను కూడా భారీగా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటోంది. మూడు నెలల క్రితమే సుమారు 2,500 మందిని ఆపేయాలని యత్నించింది. ఒక్కసారి అంత మందిని తీసేస్తే సమస్యలు వస్తాయని కూటమి ప్రభుత్వం ఢిల్లీ స్థాయిలో ఒత్తిడి తేవడంతో తాత్కాలికంగా వెనక్కితగ్గింది. ఇప్పుడు మళ్లీ ప్రయత్నాలు మొదలెట్టింది.

మూడు నెలల కిందట కొంతమంది కాంట్రాక్టు కార్మికులకు గేట్ పాస్‌లు ఇవ్వడం ఆపేశారు. మెయిన్ గేటు వద్ద ఫింగర్ ప్రింట్లు సరిగా పడలేదని, విభాగంలో అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేయలేదని రకరకాలు కారణాలు చూపించి నోటీసులు ఇచ్చారు. కొద్ది రోజులు ఆగాలని ఉక్కు మంత్రిత్వ శాఖ సూచించడంతో తాత్కాలికంగా ఆగారు. ఆ తరువాత కొన్ని కాంట్రాక్టుల కాల పరిమితి ముగిసిపోగా వాటిని రెన్యువల్ చేయలేదు. కొత్త టెండర్లను పిలవలేదు. దాంతో సుమారు 1,500 మంది మూడు నెలలుగా ఏ పనీ లేకుండా ఖాళీగా ఉన్నారు. ప్లాంటులోకి వెళ్లి పనిచేసి, వేతనం పొందే అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు ... మిగతా 6వ పేజీలో

కెరీర్ ఫెయిర్‌కు భారీ స్పందన



....వివరాలు 8, మెయిన్ 3వ పేజీల్లో

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) నగరంలోని గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 'కెరీర్ ఫెయిర్' కార్యక్రమానికి బుధవారం భారీగా తరలివచ్చిన యువతీయువకులు. ఈ కార్యక్రమానికి సుమారు 50 ప్రముఖ కంపెనీలు హాజరు కాగా, 35 వేల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారు.

కాపుజగ్గరాజుపేటలో భారీ చోరీ

- 70 తులాల బంగారు ఆభరణాలను అపహరించుకుపోయిన దొంగలు

కూర్మన్నపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి):
తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ జరిగింది. దుండగులు కిటికీ గ్రిల్స్ తొలగించి ఇంట్లోకి ప్రవేశించి 70 తులాల బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారు. ఇందుకు సంబంధించి దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 88వ వార్డు పరిధి కాపుజగ్గరాజుపేట ఎస్టీబీఎల్ సమీపంలో గల వసుంధర గార్డెన్స్‌లో ఉప్పులూరి ఉమ పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఆమె భర్త అప్పలరాజు ఉద్యోగ రీత్యా ఖతార్‌లో ఉంటున్నారు. ఉమ తల్లి రత్నం సమీపంలోని ఇంట్లో ఉంటున్నారు. ఆమెకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఈ నెల 3వ తేదీ ఉదయం ఉమ తమ ఇంటికి తాళం వేసి పిల్లలతో కలిసి తల్లి వద్దకు వెళ్లారు. బుధవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి బెడ్ రూమ్‌లోని బీరువా తలుపులు పగులకొట్టి ఉన్నాయి. బీరువాలో భద్రపరిచిన సుమారు 800 గ్రాముల బంగారు ఆభరణాలు (70 తులాలు) కనిపించకపోవడంతో ఆమె దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ ఇంటి కిటికీ గ్రిల్స్ తొలగించి ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



దుస్తులు, ఇతర వస్తువులను చిందరవందరగా పడేసిన బీరువా



అనంతుని, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు

నేడు అనంత పద్మనాభుని పెళ్లిరాట ఉత్సవం

పద్మనాభం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభుని క్షేత్రంలో ఈ నెల 9వ తేదీ నుంచి జరగనున్న కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం పెళ్లిరాట వేయనున్నట్టు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక కుంతీమాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 9.30 గంటలకు వేదపండితుల ఆధ్వర్యంలో అనంతుని పెళ్లిరాట కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి కల్యాణోత్సవాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనవలసిందిగా కోరారు.

వైభవంగా అప్పన్న కల్యాణం



కల్యాణం జరుపుతున్న అర్చకులు

సింహాచలం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సింహాద్రి అప్పన్న స్వామి ఆర్జిత నిత్య కల్యాణాన్ని బుధవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలను యథావిధిగా పూర్తి చేశాక ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఉభయదేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి శాస్త్రోక్తంగా కల్యాణాన్ని జరిపారు. భక్తులకు వేదాశీర్వచనాలు, శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

నేటి నుంచే ఎల్లమ్మ జాతర

భీమునిపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): భీమిలి ఎల్లమ్మ జాతరను గురువారం నుంచి ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. గురువారం రాత్రి తొలేళ్ళ, శుక్రవారం అనుపోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని కమిటీ అధ్యక్షుడు వి.శేఖర్ తెలిపారు. గురువారం రాత్రి నేలవేషాలు, బండ్లవేషాలతో తొలేళ్ల ఉత్సవం ప్రారంభమవుతుందన్నారు. శుక్రవారం ఉదయం నుంచి అమ్మవారి దర్శన భాగ్యాన్ని భక్తులకు లభిస్తుందన్నారు.

చురుగ్గా ఉపాధి పనులు

పద్మనాభం రూరల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని పంచాయతీలలో ఉపాధి హామీ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఉదయం 6 నుంచి 10.30 గంటల వరకు కూలీలు పనులు చేస్తున్నట్టు ఏపీవో జి.వరలక్ష్మి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వేతనదారునికి వంద రోజులు పనులు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉపాధి పనులు చేసే పరిసరాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు, ఔషధాల కిట్లను అందుబాటులో ఉంచామన్నారు. వేతనదారులకు రూ.250 నుంచి రూ.290 వరకు వేతనం వస్తుందన్నారు. పశువుల గడ్డి పెంపకానికి రైతులు దరఖాస్తు చేసుకుంటే నిధులు మంజూరు చేస్తామన్నారు. మండలంలో సుమారు 250 ఊట గుంటల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే పలు పంచాయితీల్లో 120 ఊట గుంటల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని వరలక్ష్మి కోరారు.

అనిట్స్‌లో నేడు టెక్ సదస్సు

తగరపువలస, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సంగివలస అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అనిట్స్)లో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జాతీయ స్థాయి టెక్‌ఫెస్టు 2 కె 25 పేరుతో సదస్సు జరుగుతుంది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సుకు ఇన్ఫోసిస్ హెడ్ సురేష్ నర్రా ముఖ్య అతిథిగా విచ్చేస్తారని మెకానికల్ విభాగం హెడ్ ప్రొఫెసర్ బి.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు వివిధ కళాశాలల విద్యార్థులు హాజరవుతారని అన్నారు.

నాగబాబు ఎంపికపై హర్షం

తగరపువలస, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): శాసనసభ్యుల కోటాలో నిర్వహించే ఎంఎల్‌సీ ఎన్నికలకు జనసేన అభ్యర్థిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు కె.నాగబాబును ఎంపిక చేయడం పట్ల భీమిలి నియోజకవర్గ జనసేన కన్వీనర్ డా.సందీప్, స్థానిక జనసేన అధ్యక్షుడు నీలాపు శంకరరెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఆయన ఎంఎల్‌సీ అయితే కార్యకర్తలకు మరింత మేలు జరుగుతుందన్నారు.

ఆశాల చలో విజయవాడ నేడు

పద్మనాభం రూరల్ మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తలకు కనీస వేతనం జీవోను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ ప్రతినిధి రవ్వ నరసింగరావు కోరారు. బుధవారం రేవిడి పీహెచ్‌సీ ఆవరణలో ఆశా కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం 'చలో విజయవాడ' మహాధర్నా కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు.

రహదారిపై వారపు సంత

» తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు



సంతకు వచ్చిన కొనుగోలుదారులతో రద్దీగా మారిన రహదారి

పద్మనాభం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పద్మనాభంలో ప్రతీ బుధవారం నిర్వహించే వారపు సంతను రహదారి పక్కన నిర్వహిస్తుండడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మార్కెట్ స్థలం చాలకపోవడంతో వ్యాపారులు రోడ్డు పక్కన దుకాణాలను ఏర్పాటు చేసుకోవడం.. ప్రజలు రహదారిపై నిల్చొని సరకులు కొనుగోలు చేస్తుండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒక్కోసారి రద్దీ కారణంగా వాహనాలు కూడా రోడ్డుపై బారులుతీరి నిలిచిపోతున్నాయి. సంత నిర్వహణకు వేలం పాట నిర్వహించే గ్రామ పంచాయతీ అవసరమైన వసతులు కల్పించడంలో తగిన చర్యలు తీసుకోకపోవడంతో ఈ సమస్య తలెత్తుతోంది. ఈ సంతను కోనేరు గట్టు చుట్టూ విస్తరణ చేపట్టి నిర్వహిస్తే ఈ సమస్య ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కాగా పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే సంత జరుగుతున్నా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడంతో సిబ్బంది విఫలమవుతున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి సంత సమయంలో వాహనదారులు ఇబ్బందులకు గురికాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. పంచాయతీరాజ్‌శాఖ అధికారులు కూడా ఈ సమస్యపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రామాయణాన్ని మలుపు తిప్పిన ఇంద్రజిత్తు మరణం

ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

కొమ్మాది, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఇంద్రజిత్తు మరణమే రామాయణంలో కీలకమైన మలుపు అని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. రామ, రావణ యుద్ధం వంటిది మరొకటి ఉండదన్నారు. కొమ్మాది గాయత్రి మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో నిర్వహిస్తున్న సంపూర్ణ రామాయణం ప్రవచనాల్లో భాగంగా ఇంద్రజిత్తు వధ, రామ, రావణ యుద్ధానికి సంబంధించిన ఘట్టాలను వివరించారు. లక్ష్మణుడికి, ఇంద్రజిత్తుకు యుద్ధం చివరి దశకు వచ్చినప్పుడు రామాయణానికి మూలమంత్రంగా చెప్పబడే శ్లోకంతో ఐంద్రాస్త్రాన్ని లక్ష్మణుడు ప్రయోగించి ఇంద్రజిత్తును సంహరించడం.. ఆ విషయం తెలుసుకున్న రావణుడు పుత్రశోకంతో ఎలా బాధపడ్డాడో తెలియజేశారు. అలాగే రావణుడితో శ్రీరాముడు యుద్ధం చేసి చిత్తు చేయడం, తదితర అంశాలను చాగంటి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో అష్టలక్ష్మి ఆలయ ధర్మకర్త అన్నంరాజు సత్యనారాయణ, గాయత్రి విద్యాసంస్థల కార్యదర్శి ఆచార్య సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

భీమునిపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): బీచ్ రోడ్డులోని తిమ్మాపురం 11కేవీ గ్రేహౌండ్స్ ఫీడర్ పరిధిలో మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నందున ఈ నెల 7వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కారణంగా తిమ్మాపురం, మంగమారిపేట రొయ్య పిల్లల హేచరీలు, తిమ్మాపురం కల్లాలు, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

భీమునిపట్నం (రూరల్): గోస్తనీ ఫీడర్ పరిధిలో మరమ్మతులు, చెట్ల కొమ్మలను తొలగించనున్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఈఈ పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల గొల్లలపాలెం, తాటితూరు, నగరపాలెం, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

దీర్ఘకాలిక వ్యాధులపై గ్రామీణ వైద్యులకు అవగాహన

పద్మనాభం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గ్రామీణ వైద్యులకు దీర్ఘకాలిక వ్యాధులపై బుధవారం మహేంద్ర ఆస్పత్రి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మహేంద్రగిరి మాట్లాడుతూ గ్యాస్ట్రిక్, క్యాన్సర్, మహిళల వ్యాధులు, కడుపునొప్పి, చిన్నప్రేగు ఒరుపు, తదితర వ్యాధుల లక్షణాలు, వాటిని గుర్తించే విధానాలపై అవగాహన కల్పించారు. అటువంటి వ్యాధులను గుర్తించాక ప్రాథమిక చికిత్స చేసి అనుభవజ్ఞులైన వైద్యులతో చికిత్స చేయించాలన్నారు. మండల గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యుడు జయశంకర్ కృష్ణ, సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షుడు చిరంజీవి, మండల కమిటీ అధ్యక్షుడు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

దూకుడుగా వాహనాలు నడిపితే ఇక జేబులు ఖాళీ

» సిగ్నల్స్ వద్ద ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ఏర్పాటు » ఆటోమేటిక్‌గా జరిమానాల విధింపు » పక్కాగా ట్రాఫిక్ నిబంధనల అమలు

ఆనందపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రహదారి నిబంధనలు ఉల్లంఘిస్తూ అడ్డదిడ్డంగా ప్రయాణించే వాహన చోదకులకు ముకుతాడు వేయడానికి నగర పోలీసు కమిషనరేట్ యంత్రాంగం నడుం బిగించింది. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారిపై అధునాతన యంత్రాల సాయంతో వెనువెంటనే చర్యలు తీసుకోవడానికి ఉపక్రమిస్తోంది. దీనితో ఇక నుంచి నిబంధనలు అతిక్రమించిన వారికి పోలీసుల ప్రమేయం లేకుండానే ఆటోమేటిక్‌గా జరిమానా విధించడంతో పాటు చలానాలు కూడా జారీ అవుతాయి. తగరపువలస నుంచి కూర్మన్నపాలెం వరకు సుమారు 37 కిలోమీటర్ల పొడవునా జాతీయ రహదారి ఉండగా, సుమారు 30 చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయి. వాటి వద్ద ఫేషియల్ రికగ్నిషన్ (వాహన చోదకుల ముఖాల గుర్తింపు) కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను, ముగ్గురేసి వెళ్తున్న వారిని, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిని, సిగ్నల్స్ జంప్ చేసేవారిని ఆటోమేటిక్‌గా ఈ కెమెరా గుర్తిస్తుంది. అనంతరం ఫొటో తీసి ఆ వ్యక్తిని గుర్తిస్తుంది. జరిమానాకు సంబంధించిన ఈ-చలానా ఆటోమేటిక్‌గా సంబంధిత వాహన యజమానికి జారీ అవుతుంది. ఇంతవరకు నిబంధనలు అతిక్రమించిన వారిని పోలీసులు వాహనంతో పాటు ఫొటో తీసి అప్‌లోడు చేసి జరిమానా విధించేవారు. ఇకపై పోలీసుల ప్రమేయం లేకుండానే అన్నీ జరిగిపోనున్నాయి. అలా నిబంధనలను పలుమార్లు అతిక్రమించిన వారి లైసెన్సులు కూడా ఆటోమేటిక్‌గా రద్దయ్యే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఆనందపురం సమీపంలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద ఈ కెమెరాలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు పలువురికి ఆటోమేటిక్‌గా జరిమానాలు విధించినట్లు చెబుతున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జరిమానాల బారిన పడకుండా చూసుకోవాలని స్థానిక పోలీసులు సూచించారు.

గ్రామదేవత ఉత్సవాలకు సహకరించండి



జడ్సీకి వినతిపత్రం అందిస్తున్న కమిటీ ప్రతినిధులు

భీమునిపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): భీమిలి గ్రామదేవత నూకాలమ్మ ఉత్సవాలు ఈ నెల 27 నుంచి 30 వరకూ జరగనున్నందున జీవీఎంసీ తరపున సహకారం అందించాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అల్లిపిల్లి వేణుబాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు సమక్షంలో కమిటీ సభ్యులు జోనల్ కమిషనరు ప్రేమ ప్రసన్న వాణిని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం అధ్యక్షులు వేణుబాబు విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ప్రస్తుతం తాత్కాలికంగా గంటస్తంభం జంక్షన్‌లో నిర్వహిస్తున్న కూరగాయలు, చేపల మార్కెట్‌లను వేరే ప్రాంతానికి తరలించాలని కోరామన్నారు. నూకాలమ్మవారి ఆలయం, అమ్మవారి చదురుపట్టు ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అమ్మవారి ఊరేగింపు జరిగే రహదారుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పట్టణంలో సంచార మరుగుదొడ్లు, రెండు పూటలా కుళాయిల ద్వారా మంచి నీరు సరఫరా చేయాలని, భక్తులకు తాగునీటిని అందించాలని కోరినట్లు తెలిపారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వై.హరి, కోశాధికారి పి.ఎర్రయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు స్వదేశీ గోవులనే సమర్పించండి

» లేకుంటే రజిత, స్వర్ణ గోప్రతిమలను కానుకగా ఇవ్వండి

» సింహాచల దేవస్థానం అధికారుల విజ్ఞప్తి

సింహాచలం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సింహాద్రి అప్పన్న స్వామికి అనాదిగా వస్తున్న ఆచారానికి అనుగుణంగా పలువురు భక్తులు గోసంతతిని సమర్పిస్తుంటారు. అటువంటి వాటిలో స్వదేశీ సంతతికి చెందిన వాటిని, పూర్తి ఆరోగ్యవంతమైన వాటిని మాత్రమే సమర్పించాలని ఆలయ అధికారులు పలు రకాలుగా విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. అప్పన్నకు స్వదేశీ గోసంతతి లేదా రజిత లేదా స్వర్ణ వంటి లోహాలతో చేసిన గో ప్రతిమలను హుండీలలో సమర్పించాలని కోరుతున్నారు. లేదా అందుకు సమానమైన నగదును హుండీలలో సమర్పించి భక్తులు తమ మొక్కులు తీర్చుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. బుధవారం చేపట్టిన హుండీల లెక్కింపులో రెండు రజిత గో ప్రతిమలను భక్తులు సమర్పించారు.

'మహాత్మాగాంధీ పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలి'

భీమునిపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి నూకాలమ్మ ఆలయం వద్దనున్న మునిసిపల్ ఫిషర్‌మెన్ కాలనీలో గల మహాత్మాగాంధీ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్-117ను సవరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచిదైనప్పటికీ కొన్ని ప్రాంతాల్లో తల్లిదండ్రుల ఆలోచన మేరకు పాఠశాలల పనితీరు ఉండాలన్నారు. ఈ క్రమంలో మహాత్మాగాంధీ ప్రాథమిక పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని పేర్కొన్నారు.

అవంతిలో టెక్‌ఫెస్ట్ సదస్సు ప్రారంభం



విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు నమూనాను పరిశీలిస్తున్న సంస్థ చైర్మన్ ముత్తంశెట్టి

పద్మనాభం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): భీమిలి మండలం అవనాం సమీపంలోని బసవపాలెం అవంతి రీసెర్చి అండ్ టెక్నాలజికల్ అకాడమీలో 'నేషనల్ లెవెల్ టెక్‌ఫెస్ట్ టెక్ విశిష్టత 2కె 25' అనే అంశంపై వైజ్ఞానిక కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. గురువారం కూడా కొనసాగే ఈ సదస్సును అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఇతర అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ అనేక రంగాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని మూల సిద్ధాంతాలు, వాటి ప్రయోగాత్మక నైపుణ్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఉద్యోగ సాధన కోసం ప్రాక్టికల్ నైపుణ్యం సాధించాలన్నారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న రెండువేల మంది విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టుల నమూనాలు పరిశీలించి వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి.సుజాత, వరంగల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సీఎస్సీ ఆర్‌వీ రాజ్‌కుమార్, వెంకటకృష్ణారావు, విశాఖపట్నం జీఎంఎస్‌టీఎల్ రిజిస్టర్ శాస్త్రవేత్త త్రిమూర్తులు, విశాఖపట్నం ఇంస్ప్రిడ్జ్ ఐటీ సొల్యూషన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ చైతన్య, ప్రధాన అనుసంధానకర్తలుగా ఏయూ రిటైర్డు ఇంగ్లీషు ప్రొఫెసర్ నారాయణ, గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ చంద్రకుమార్, అవంతి అకాడమీ ప్రిన్సిపాల్ గోవింద్, సంస్థల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్, హెచ్‌ఆర్ డైరెక్టర్ చంద్రశేఖరరావు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు గీత కార్మికుల మద్యం దుకాణాలకు లాటరీ

విశాఖపట్నం,మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలను గురువారం లాటరీ ద్వారా కేటాయించనున్నారు. జిల్లాలో 14 దుకాణాలకు 316 దరఖాస్తులు అందడంతో వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్‌లో కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో లాటరీ తీయనున్నట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ తెలిపారు. దరఖాస్తుదారులంతా అన్ని పత్రాలతో మధ్యాహ్నం రెండు గంటలకు వేదిక వద్దకు హాజరుకావాలని కోరారు.

14న అన్ని జిల్లాలలో ర్యాలీలు, ధర్నాలు

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ

కూర్మన్నపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ఈ నెల 14న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ర్యాలీలు, ధర్నాలు చేయనున్నట్టు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1483వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని సెయిల్‌లో విలీనం చేస్తున్నట్టు కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామి ప్రకటించాలన్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన ప్లాంటుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు ఊపిరి పోయాలని కోరారు.

దయాల్‌నగర్‌లో గూండారాజ్

... 5వ పేజీ తరువాయి

చదునుగా మారిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని తమ కుటుంబ సభ్యులకు వాటాలుగా పంచుకున్నారు. వారు నిర్మించుకున్న షెడ్/పాకలకు కరెంట్ మీటరుతోపాటు ఇంటి పన్ను అసెస్‌మెంట్‌లు జారీ అయిపోయాయి. అలాంటివారిలో కొందరు కాలక్రమేణా తమ షెడ్/పాకలను తొలగించి ఆ స్థానంలో పక్కా ఇళ్లను నిర్మించుకోవడం మొదలుపెట్టారు. వారిని చూసి ఇతర ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో ఉండేవారు, పనులకోసం గాజువాక వచ్చినవారు కొండవాలులో ఆక్రమిత స్థలాలను నామమాత్రపు ధరకు కొనుగోలు చేసుకుని షెడ్లు నిర్మించుకోవడం పెరిగింది. అదంతా ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉండడంతో రెవెన్యూశాఖ అధికారులు అప్పుడప్పుడు వెళ్లి ఆక్రమణలను తొలగిస్తుండేవారు. నివాసాలు ఏర్పాటుచేసుకున్నవారు వారిని ఏదోరకంగా మేనేజ్ చేసుకుంటూ వస్తున్నారు. అయితే 2019 ఎన్నికల తర్వాత దయాల్‌నగర్ కొండపై పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వైసీపీ నేత కుమారుడు కొండపై పెత్తనం చేయడం మొదలుపెట్టారు. కొండపై అంతా ప్రభుత్వ భూమి కావడంతో అక్కడ నిర్మాణాలు చేసుకోవాలంటే ఎవరైనా తనను కలవాల్సిందేనని హుకుం జారీచేశారు. తనకు తెలియకుండా ఎవరైనా ఇల్లు నిర్మిస్తే జీవీఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులను ఉసిగొల్పి నిర్మాణపనులను అడ్డుకునేవారు. వంద గజాల స్థలంలో ఇల్లు కడుతున్నట్టయితే ఆ స్థలం కనీసం రూ.20 లక్షలు ఖరీదుచేస్తుంది కాబట్టి, అందులో సగం తనకు ఇవ్వాలని డిమాండ్ చేసేవారు. ఇవ్వకపోతే తన మనుషుల ద్వారా వారిని తన ఇంటికి పిలిపించుకుంటారు. ఇంట్లోకి ప్రవేశించే ముందు అతని మనుషులు బాధితుడి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని, లోపలకు పంపించి గేట్లు వేసేస్తారు. అర్ధరాత్రి వరకు అక్కడే నిర్బంధిస్తా. తనమాట వినకపోతే ఇల్లు కట్టుకోవడం పక్కనపెడితే, ప్రాణాలతో ఉండడం సాధ్యం కాదని బెదిరించడం, చేయి చేసుకోవడం చేస్తుండేవారు. దాంతో బాధితులు భయభ్రాంతులకు గురై ఆయన అడిగినంత ఇవ్వసాగారు.

గత నాలుగేళ్లలో రూ.పది కోట్లు వసూలు

దయాల్‌నగర్ కొండపై వైసీపీ నేత కుమారుడు గత నాలుగేళ్లలో దాదాపు రూ.పది కోట్లు వరకు వసూలు చేసినట్టు స్థానికులు చెబుతున్నారు. గత నాలుగేళ్లలో కొండపై నిర్మించిన ప్రతి ఇంటి నుంచి రూ.ఐదు లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ వసూలుచేసినట్టు ఆరోపిస్తున్నారు. నూకాలమ్మగుడి సమీపంలో సుమారు వంద గజాల స్థలాన్ని వేరొకరికి రూ.16 లక్షలకు స్వయంగా ఆయనే విక్రయించారని స్థానికులు చెబుతున్నారు.

బోర్‌వెల్స్‌లో పనిచేస్తున్న ఒక వ్యక్తి చాలాకాలం కిందట దయాల్‌నగర్ పెట్రోల్‌బంకు వెనుక కొండవాలులో షెడ్ వేసుకుని కుటుంబంతో నివాసం ఉంటున్నారు. షెడ్ స్థలంలో పక్కా ఇల్లు నిర్మించుకుంటుంటే హిట్లర్ (వైసీపీ నేత కుమారుడికి దయాల్‌నగర్ కొండ ప్రాంతవాసులు పెట్టుకున్న పేరు) అక్కడకు తన మనుషులతో వెళ్లి ఆ స్థలం విలువ రూ.20 లక్షలు ఉంటుంది కాబట్టి, తనకు రూ.పది లక్షలు ఇచ్చి నిర్మాణం చేసుకోవాలని పనులను అడ్డుకున్నారు.

బియ్యపువానిపాలెం సమీపంలో కొండవాలులో ఒక వ్యక్తి చాలా ఏళ్ల కిందట ఒకరి నుంచి రూ.ఆరు లక్షలకు 200 గజాల స్థలం కొనుక్కొన్నాడు. ఆ స్థలంలో ఇటీవల ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా హిట్లర్ అడ్డుకుని సగం తనకు ఇవ్వాల్సిందేనంటూ రెవెన్యూ అధికారుల ద్వారా నిర్మాణాన్ని నిలిపివేయించారు.

దయాల్‌నగర్ వాటర్‌ట్యాంక్ వద్ద సుమారు వంద గజాల స్థలాన్ని ఒక కుటుంబం సుమారు 15 ఏళ్ల నుంచి ఆధీనంలో ఉంచుకుంది. ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసేందుకు వారు సిద్ధపడగా, రెవెన్యూ అధికారులను పంపించి ఆ స్థలంలో నిర్మాణం చేయకూడదని బెదిరించారు. ఆ స్థలాన్ని హిట్లర్ తాజాగా వేరొకరికి రూ.10 లక్షలకు విక్రయించి ఇల్లు కట్టుకోవచ్చునని అభయం ఇవ్వడంతో బుధవారం నుంచి ఆస్థలంలో పనులు ప్రారంభించారు.

కొండపై వాటర్‌ట్యాంక్ పక్కన ఒకరు ఇంటి నిర్మాణం ప్రారంభించగా వారిని తన ఇంటికి పిలిచి రూ.నాలుగు లక్షలు కప్పం ఇచ్చిన తర్వాత అనుమతిచ్చాడు. ఇల్లు నిర్మాణం పూర్తయిన తర్వాత గృహప్రవేశం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా, సదరు హిట్లర్ మళ్లీ ఇంటి యజమానిని పిలిచి తనకు మరో రూ.రెండు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తాను ఇంక ఇచ్చుకోలేనని ఇంటి యజమాని చేతులెత్తేయడంతో రెవెన్యూ అధికారులను, వార్డు ప్లానింగ్ సెక్రటరీని పంపించి కొత్తగా నిర్మించిన ఇంటిని పాక్షికంగా కూలగొట్టించడం విశేషం.

రిజిస్ట్రార్ కార్యాలయాలకు అద్దె కష్టాలు

... 5వ పేజీ తరువాయి

మారిపోవాలని అనుకున్నా...కొత్తగా ఎవరూ అద్దెకు ఇవ్వడానికి ముందుకురావడం లేదు. ప్రస్తుతం మధురవాడ కార్యాలయానికి నెలకు రూ.24 వేలు, ద్వారకానగర్ కార్యాలయానికి రూ.25 వేలు, గోపాలపట్నం కార్యాలయానికి రూ.57 వేలు, పెందుర్తికి రూ.48 వేలు, పెదగంట్యాడకు రూ.41 వేలు, సూపర్ బజారు కార్యాలయానికి రూ.1.25 లక్షలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి రూ.77 వేలు అద్దె చెల్లిస్తున్నారు. కొన్ని కార్యాలయాలకు 2023 మే నెల నుంచి అద్దెలు కట్టడం లేదు. మరికొన్నింటికి 2023 జూలై నుంచి అద్దెలు ఇవ్వలేదు. ఇంకో రెండు నెలలు ఆగితే రెండేళ్ల అద్దె బకాయి పడినట్టు అవుతుంది. జిల్లా మొత్తం చూసుకుంటే 2025 ఫిబ్రవరి నాటికి రూ.84 లక్షలు బకాయిలు ఉన్నాయి.

ఆస్తి పన్ను కూడా బకాయి...

జిల్లాలో గాజువాక, భీమునిపట్నం కార్యాలయాలు సొంత భవనాల్లోనే నడుస్తున్నాయి. వాటికి ప్రతి ఆరు నెలలకు ఆస్తి పన్ను చెల్లించాలి. వాటికి కూడా నిధులు ఇవ్వడం లేదు. ఈ రెండు కార్యాలయాలకు కలిపి సుమారు రూ.15 లక్షల వరకు ఆస్తిపన్ను కట్టాల్సి ఉంది. జిల్లా అధికారులు అమరావతికి లేఖలు పంపుతున్నా అక్కడి నుంచి పెద్దగా స్పందన కనిపించడం లేదు.

ఎనిమిది సార్లు ఆస్తిపన్ను పెంచారు...మీరు అద్దె పెంచరా?

పెందుర్తి కార్యాలయం యజమాని రెవెన్యూ మంత్రికి లేఖ

పెందుర్తిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శానాపతి రామలక్ష్మి అనే ఆమె తన భవనంలో కొంతభాగం 2007లో అద్దెకు ఇచ్చారు. 2016లో ఒకసారి అద్దె పెంచారు. ఆ తరువాత ఇప్పటివరకూ అద్దె పెంచలేదు. దీనిపై ఆమె సబ్ రిజిస్ట్రార్‌తో పాటు రెవెన్యూ శాఖ మంత్రికి రెండు రోజుల క్రితం లేఖ రాశారు. 2016 నుంచి ఇప్పటివరకూ ఆస్తి పన్ను ఎనిమిది సార్లు పెంచారని, అద్దె మాత్రం పెంచడం లేదని ఆరోపించారు. అద్దె బకాయిలు ఇవ్వడంతో పాటు అద్దె పెంచాలని, లేదంటే ఖాళీ చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. దీనినే నోటీసుగా భావించాలని పేర్కొన్నారు.

18న జీవీఎంసీ బడ్జెట్ సమావేశం?

... 5వ పేజీ తరువాయి

ఎం.ఎన్.హరేంధిరప్రసాద్‌తో బుధవారం మేయర్ గొలగాని హరివెంకటకుమారి, అధికారులు చర్చించారు. ఈనెల 18న బడ్జెట్ సమావేశం ఏర్పాటుచేయాలనుకుంటున్నట్టు అధికారులు వివరించగా, ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఆలోగా జీవీఎంసీకి కొత్త కమిషనర్‌ను నియమిస్తే ఇబ్బంది లేదని, లేనిపక్షంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా తానే హాజరవుతానని స్పష్టంచేయడంతో అధికారులు బడ్జెట్ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభించారు. అలాగే ఈనెల 21న జీవీఎంసీ సర్వసభ్య సమావేశం (కౌన్సిల్) ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు. కార్పొరేటర్లంతా కౌన్సిల్ సమావేశంలో చర్చించేందుకు అవసరమైన అంశాలను పంపించాలని అధికారులు విజ్ఞప్తిచేశారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈనెల 18న బడ్జెట్ సమావేశం, 21న సర్వసభ్య సమావేశం జరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

కాంట్రాక్టు కార్మికుల కుదింపు!

... 5వ పేజీ తరువాయి

వందకు 30 మందిని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత మూడు రోజులుగా కాంట్రాక్టర్లను పిలిచి నేరుగా వారికే చెబుతున్నారు. మీ దగ్గర ఎంత మంది పనిచేస్తున్నారో చూసుకొని, అందులో వందకు 30 మంది చొప్పున ఆపేయాలని ప్లాంటు మానవ వనరుల విభాగం సూచించింది. ఎవరిని తీసేస్తారో మీ ఇష్టం...అని వారికే వదిలేసింది. ఈ నెల ఏడో తేదీన అందరికీ వేతనాల స్లిప్పులు ఇస్తారని, ఆ తరువాత కొత్త నెల స్లిప్పులు తయారవుతాయి కాబట్టి అప్పటికి కుదించిన కార్మికులే ఉండాలని స్పష్టంచేశారు. దాంతో సుమారు 2,500 మందిని తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంట్రాక్టర్లకు ఏమి చేయాలో అర్థం కాక యూనియన్ నాయకులతో సంప్రతిస్తున్నారు. కార్మికుల సంఖ్య తగ్గించాలని చాలా కచ్చితంగా చెప్పారని, ఆ మేరకే వేతనాలు ఇస్తామని తెలిపారని, తగ్గించక తప్పదని వాపోతున్నారు. ఇతర రాష్ట్రాల వారిని, తీసేసినా తిరగబడని వారిని గుర్తించి తొలి దశలో తప్పించాలని చూస్తున్నారు. ఈ విషయంలో కార్మిక సంఘ నాయకులు కూడా బయటకు మాట్లాడడం లేదు. ఇటీవలె వారు యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చారు. దాంతో యాజమాన్యం పిలిచి చర్చలు జరిపింది. ఈ నెల 11న మరో సమావేశం ఉంది. ఈలోగానే కాంట్రాక్టు కార్మికులను తీసేయాలని చూస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులను భారీ సంఖ్యలో తగ్గిస్తే ప్లాంటులోని వివిధ విభాగాల్లో నిర్వహణ పనులు మరింత దిగజారిపోతాయని, ఏ పనీ సకాలంలో పూర్తి చేయడానికి అవకాశం ఉండదని అధికార వర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. స్టీల్‌ప్లాంటుకు ఆర్థిక సాయం చేయడం వరకే దృష్టిపెట్టిన ప్రజా ప్రతినిధులు...ఇతర అంశాలను పట్టించుకోవడం లేదు. తక్షణమే యాజమాన్య నిర్ణయాలపై స్థానిక ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటుచేసి, తగిన సూచనలు చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

... 5వ పేజీ తరువాయి

న్యూకాలనీ సాయిబాబా గుడి వద్ద చెట్టును ఢీకొన్నారు. ఈ ఘటనలో యశ్వంత్, సాయికుమార్‌లు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పరసలో ఉత్సాహంగాపాల్గొన్న యువకులు మృత్యువాత పడ్డారనే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, వారి స్నేహితులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. కంచరపాలెం ట్రాఫిక్ సీఐ దాశరథి నేతృత్వంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్.రాయవరం నుంచి నగరానికి వచ్చి...

ప్రమాదంలో మృతిచెందిన గొడుగు యశ్వంత్ కుమార్ కుటుంబ సభ్యులు ఎస్.రాయవరం నుంచి నగరానికి జీవనోపాధి నిమిత్తం వచ్చారు. సాయికుమార్ తండ్రి తిక్కవానిపాలెం సమీపంలో ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. సాయికుమార్, యశ్వంత్‌లు డీ మార్టు షాపింగ్ మాల్‌లో సరకులు డెలివరీ చేసే బాయ్స్‌గా పనిచేస్తున్నారు. యశ్వంత్‌కుమార్ తండ్రి గోపి, తల్లి జ్యోతి కూలిపనులతో జీవనం సాగిస్తున్నారు.

ఇంటర్ పరీక్షలు రాసిన 11 మంది ఖైదీలు

ఆరిలోవ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న 11 మంది ఖైదీలు బుధవారం ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసినట్టు కేంద్రకారాగార సూపరింటెండెంట్ మహేశ్‌బాబు తెలిపారు. ఈ పరీక్షలు ఈ నెల 3 నుంచి ప్రారంభమయ్యాయి. జైలులో ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ ఏర్పాటు చేసిన కేంద్రంలో పరీక్షలకు ఖైదీలు హాజరవుతున్నట్టు సూపరింటెండెంట్ తెలిపారు.

28న డాక్ పెన్షన్ అదాలత్

ఎంవీపీ కాలనీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఎంవీపీ కాలనీలో ఈ నెల 28న ఆర్ఎంఎస్ డివిజనల్ స్థాయి 103వ డాక్ పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్టు కార్యాలయ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలనుంచి ఆర్ఎంఎస్‌కు సంబంధించిన పోస్టల్ సర్వీస్, పెన్షన్‌లపై ఫిర్యాదులు పరిష్కరించేందుకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. మెయిల్స్, స్పీడ్ పోస్టు, పార్శిల్స్, మనీ ఆర్డర్‌లు తదితర సమస్యలతో వినియోగదారులు రావచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పరిధిలోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదులను ఈ నెల 15లోగా ఆర్ఎంఎస్ డాక్, పెన్షన్ అదాలత్ పేరుతో అడ్మినిస్ట్రేటివ్ కాంప్లెక్స్, ఎంవీపీ బస్ డిపో, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నం 530 017 చిరునామాకు పంపించాలని కోరారు.

ఎన్ఎంయూఏ వ్యవస్థాపకునికి నివాళి



రామ్మోహనరావు చిత్రపటం వద్దనివాళి అర్పిస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు

ద్వారకాబస్‌స్టేషన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు, రాజీవ్‌రత్న అవార్డు గ్రహీత దివంగత పి.రామ్మోహనరావు 20వ వర్ధంతిని బుధవారం మద్దిలపాలెం ఎన్ఎంయూఏ కార్యాలయంలో నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి పీవీవీ మోహన్, ఇతర యూనియన్ నాయకులు రామ్మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామ్మోహన్‌రావు ఆర్టీసీ కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా చైర్మన్ ప్రాన్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేఎస్ఎన్ మూర్తి, డివిజనల్ కార్యదర్శి ఏకే శివాజీ, మద్దిలపాలెం డిపో శాఖ అధ్యక్షుడు ఎం.ఈశ్వరరావు, కార్యదర్శి పి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **శబ్దం:** సంగం, శారద, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ- 2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక),
- **మజాకా:** శ్రీ వెంకటేశ్వర-1, రమాదేవి, శ్రీరామా, గోకుల్, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం),
- **డ్రాగన్:** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి),
- **తండేల్:** శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, నరసింహ(గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ)
- **సంక్రాంతికి వస్తున్నాం:** మెలోడి, జగదాంబ, కాంతి, శ్రీనరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
- **డాకు మహారాజ్:** శరత్, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **గేమ్ ఛేంజర్:** మెలోడి, సంగం, కామేశ్వరి, కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 14, వంకాయలు (తెలుపు) 28, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 44, పచ్చిమిర్చి 26, కాకరకాయలు 40, బీరకాయలు 54, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 18, క్యాబేజి 12, క్యారెట్ 28 దొండకాయలు 34, బంగాళదుంపలు 15, అరటికాయ 6, మునక్కాడలు (కిలో) 60, అల్లం 50, బరబాటి 36, ముల్లంగి 2, నిమ్మకాయలు (కిలో) 90, బద్దచిక్కుడు 34, దోస కాయలు 20, వెల్లుల్లి 110, కొబ్బరికాయ 25, బీన్స్ 36, కీరదోస 32, కాప్సికమ్ 38, పొట్లకాయ 28, చేమదుంపలు 38 చిలగడదుంపలు40, కంద 64, దేముడు చిక్కుడు 60, గోరుచిక్కుడు 36, కూర పెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 15, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడి కాయ 30, కర్రపెండలం 22, మామిడి అల్లం 64, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)	(వంద - రూ.లలో)
విశాఖపట్నం	435
విజయనగరం	439
శ్రీకాకుళం	439

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	95
లైవ్ ధర	115
విత్ స్కిన్	200
స్కిన్‌లెస్	210



టీటీడీ కూడలి వద్ద చురుగ్గా సాగుతున్న పనులు



గోవింద నామాలతో ఎంవీపీ కాలనీలోని టీటీడీ కూడలి (నమూనా)

టీటీడీ సర్కిల్‌కు ఆధ్యాత్మిక శోభ

- చురుగ్గా సాగుతున్న పనులు
- మూడు వారాల్లో పూర్తయ్యే అవకాశం
- గోవింద నామాలతో తీర్చిదిద్దుతున్న వైనం

ఎంవీపీ కాలనీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రధాన కూడళ్లను స్మార్ట్ సిటీ నిధులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగా ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద ఉన్న సర్కిల్‌ను పూర్తి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే ఇది టీటీడీ కూడలిగా పేరొందడంతో ఆ పేరుకు తగ్గట్టే తీర్చిదిద్దాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు నాలుగు రోడ్ల మధ్యలో గోవింద నామాలతో సుందరంగా నిర్మాణాలు చేపడుతున్నారు. కొద్దిరోజులుగా ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటివరకు దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. మరో మూడు వారాల్లో అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ కూడలి నిర్మాణానికి రూ.1.44 కోట్లు వెచ్చిస్తున్నారు. గతంలో ఇక్కడ సాధారణ సర్కిల్ ఉండేది. తాజాగా చుట్టూ తవ్వి, స్టోన్లతో రోడ్డు నిర్మించారు. ఈ పనుల వల్ల ట్రాఫిక్‌కు కొంతమేర అంతరాయం నెలకొంటోంది. అయితే ఆధ్యాత్మిక కూడలిగా తీర్చిదిద్దే క్రమంలో ఇబ్బందులు ఎదురైనా సమస్య లేదని స్థానికులు చెబుతున్నారు. ఇటు ఇసుకతోట నుంచి, అటు బీచ్ రోడ్డు నుంచి వచ్చేటప్పుడు సుదూరం నుంచి ఇరువైపులా సాక్షాత్కరించేలా శంఖు, చక్ర, నామాలను ఏర్పాటు చేసి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. వాటితో పాటు వాటర్ ఫౌంటైన్లు, విద్యుత్ దీపాలను అమర్చనుండడంతో ఆధ్యాత్మికతతో పాటు ఈ సర్కిల్ ఆహ్లాదకరంగా రూపుదిద్దుకుంటుందని స్థానికులు భావిస్తున్నారు. ముఖ్యంగా టీటీడీ కల్యాణ మండపంలో వివాహ వేడుకలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విరివిగా జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలోనే ఇక్కడ శంఖు, చక్ర, నామాలతో తీర్చిదిద్దడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జీవోలు 21, 31లను రద్దుచేయాలి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

సిరిపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లకు సమస్యాత్మకంగా మారిన జీవోలు 21, 31లను రద్దుచేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం (ఏఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటోడ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సీఎం చంద్రబాబు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాహన మిత్ర రూ.15 వేలు, జీవోలు 21, 31 సవరిస్తామని డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేస్తామని వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ అమలు చేస్తానని ఇచ్చిన హామీలు అమలుకాలేదన్నారు. పెరిగిన డీజిల్, పెట్రోల్, సీఎన్జీ గ్యాస్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, ఊబర్, ఓలా, రాపిడో వాహనాలకు ప్రభుత్వ అనుమతి ఇచ్చి ఆటో అండ్ మోటార్ కార్మికులకు ఆదాయం లేకుండా చేస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు బీసీహెచ్ మసేను, ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి, ఎస్కే రెహమాన్, అచ్యుతరావు, మన్మథరావు, రమణ, కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని అసోసియేషన్‌కు అప్పగించండి

- జోనల్ కమిషనర్‌కు భానునగర్ వాసుల వినతి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భానునగర్ వాసులు

వెంకోజీపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నగరం నడిబొడ్డున రూ.కోట్లు విలువ చేసే స్థలాన్ని జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారని, దానిని అసోసియేషన్‌కు అప్పగించాలని భానునగర్ వాసులు బుధవారం జెడ్సీ శివప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. సీతమ్మధార నుంచి వెంకోజీపాలెం వరకు రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లను కోల్పోయిన 127 మందికి 16వ వార్డులోని భానునగర్‌లో 1988-89 కాలంలో స్థలాలిచ్చారు. ఈ లేఅవుట్‌లో 450 గజాలను పార్కు స్థలంగా కేటాయించారు. ఈ క్రమంలో స్థానికులు దీనిని కబ్జా చేశారు. ఈ విషయమై కాలనీ వాసులు హైకోర్టుకు వెళ్లి డిక్రీ పొందారు. మూడేళ్ల క్రితమే హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ అధికారులు ఈ స్థలంలో సగానికి ఫెన్సింగ్ వేసి, బోర్డును ఏర్పాటుచేశారు. మిగిలిన స్థలం కబ్జాదారుల చేతిలోనే ఉంది. దీనిపై ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో విన్నవించినా ఫలితం కనిపించలేదు. దీంతో జెడ్సీని ఆశ్రయించారు. స్పందించిన జెడ్సీ ఆ స్థలంలో శుక్రవారం సర్వే జరుపుతామని, ఆక్రమణలను తొలగించి, అసోసియేషన్‌కు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. జెడ్సీని కలిసిన వారిలో వంకా శివశంకర్, జి.వామనమూర్తి, కాంతం, మణి, దేవి, దేవుడమ్మ, లక్ష్మి, హైమ, తదితరులున్నారు.

జాతీయ సమైక్యతా శిబిరంలో ఏయూ విద్యార్థుల ప్రతిభ

వెంకోజీపాలెం, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లి ఎస్‌ఓఏ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో ఏయూ వలంటీర్ల బృందానికి నృత్యంలో ప్రథమ బహుమతి లభించింది. అలాగే, డిబెట్‌లో వై.సాయి ప్రణతి మొదటి బహుమతిని, వ్యాస రచనలో కె.లక్ష్మీ ప్రసన్న రెండో బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా బుధవారం ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ తన కార్యాలయంలోఎన్ఎస్ఎస్ వలంటీర్లను, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎన్ఎస్ఎస్ అధికారి జి.గౌరీశంకరరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరినాథ్ పాల్గొన్నారు.



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న వీసీ రాజశేఖర్

వెబ్‌నార్‌లో పాల్గొన్న వీసీ

వెంకోజీపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్‌రెడ్డి , రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అనంతరం విభిన్న అంశాలపై వర్చువల్ సమావేశాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం డీఎస్‌టీ, యూజీసీ తదితర విభాగాలు సంయుక్తంగా ఉపాధి కల్పనపై వెబ్‌నార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించారు. ఏయూ నుంచి వీసీ, రిజిస్ట్రార్‌లతో పాటు డీన్‌లు కె.బసవయ్య, ఆచార్య పి.మల్లికార్జునరావు, ఆచార్య వజీర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్లాష్‌మాబ్‌ను తిలకిస్తున్న విద్యార్థులు



ఫ్లాష్‌మాబ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు

ఉత్సాహంగా ఉమెన్స్ డే ఫ్లాష్ మాబ్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ విద్యార్థులు బుధవారం ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం లా కళాశాల ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాదిగా విద్యార్థులు హాజరయ్యారు. సమాజంలో స్త్రీ పాత్ర, మహిళలను గౌరవించే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. **- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి**



ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్న దృశ్యం

సందడిగా బయో డైవర్సిటీ పార్కు వార్షికోత్సవం



అవగాహన కల్పిస్తున్న జ్యోతికుమారి, రామమూర్తి తదితరులు

పెదవాల్తేరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): డాల్ఫిన్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ, బయోడైవర్సిటీ పార్కు 24వ వార్షికోత్సవాన్ని వీఎంఆర్‌డీఏ సమన్వయంతో బుధవారం పెదవాల్తేరులో ఘనంగా నిర్వహించారు డైట్ భీమిలి, జెడ్పీహెచ్ స్కూల్ చంద్రంపాలెం, యూనిటీ డిగ్రీ కళాశాల, సమతా డిగ్రీ కళాశాల విద్యార్థులు, డీఎన్‌సీఎస్ సభ్యులు పార్కును సందర్శించారు. తూర్పు కనుమల్లో సీతాకోకచిలుకల సర్వే, సముద్ర తాబేళ్ల సంరక్షణపై అవగాహన కల్పించారు.అనంతరం జీవ వైవిధ్య పరిరక్షణపై వర్కుషాపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ డైరెక్టర్‌డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జ్యోతికుమారి మాట్లాడుతూవిద్యార్థులు ఈ ఉద్యానవనాన్ని సందర్శించాలన్నారు. పాఠ్యాంశాల్లో దీనిని ప్రవేశపెట్టాలన్నారు. అనంతరం ఆర్‌సీడీ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ విద్యార్థులకు అరుదైన మొక్కలపై అవగాహన కల్పించారు. డీఎన్‌సీఎస్ సలహాదారులు కె.కామేశ్వరరావు, రవి, సుధాకర్, డీఎన్‌సీఎస్ కార్యవర్గ సభ్యులు జేడీ అరుదైన జపనీస్ చెర్రీ ప్రూనస్ సెర్రులాటా మొక్కను నాటారు. ప్రకృతి పరిరక్షణపై డాల్ఫిన్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ, బయోడైవర్శిటి పార్కు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం.రామమూర్తి అవగాహన కల్పించారు. కాగా జీవ వైవిధ్యం పర్యావరణ అధ్యయన యాత్రలో భాగంగా బయోడైవర్శిటీ పార్కును బుధవారం మధురవాడ శ్రీనివాస్ స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, గౌతంసాయి సభ్యులతో పాటు వంద మంది విద్యార్థులు సందర్శించారు.

ఎన్ఎస్‌టీఎల్‌లో ఘనంగా జాతీయ సైన్స్‌డే

గోపాలపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ సైన్స్ డే వేడుకలను ఎన్ఎస్‌టీఎల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ అవినాశ్ చందర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో నాటి చరక, ఆర్యభట్ట వంటి శాస్త్రవేత్తలు సామర్థ్యాన్ని చాటారన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెంది అగ్రస్థానంలో నిలిచిన తొలి 25 సంస్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారని గుర్తుచేశారు. ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ సైన్స్ భారతీయుల నుంచి విడదీయరాని భాగమన్నారు. వికసిత భారత్ కోసం సైన్స్ అండర్ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువత అనే జాతీయ సైన్స్‌డే థీమ్‌కు ఎన్ఎస్‌టీఎల్ ప్రాధాన్యమిచ్చిందన్నారు. భారత నావికాదళానికి నీటి అడుగున ఆయుధాల అభివృద్ధిలో స్వదేశీ పరిజ్ఞానంతో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. సైన్స్‌డే-25 చైర్మన్ బోని రమేశ్‌బాబు మాట్లాడుతూ నౌకాదళ వ్యవస్థల అభివృద్ధి, రక్షణ దిగుమతును తగ్గించే దిశగా కృషి చేస్తుందన్నారు. అనంతరం ముఖ్య అతిథులు హైడ్రోడైనమిక్స్ రీసెర్చ్,



సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్-ఎనబుల్డ్ డేటా బేస్ జ్ఞాన్ జోష్‌ను ప్రారంభించారు. ఎన్ఎస్‌టీఎల్ సైంటిస్టు కె.ఉదయ్ ఆనంద్ చేసిన పరిశోధనకు గాను సిలికాన్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్లు డాక్టర్ హెచ్ఎన్ దాస్, రాజేశ్వరీదేవి, సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ జీవీ కృష్ణకుమార్, డాక్టర్ ఎస్కే పాణిగ్రాహి, యూనియన్ సభ్యులు, వర్క్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను నిత్యం పర్యవేక్షించండి: కలెక్టర్



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

వెంకోజీపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ పారిశుధ్య పనులను నిత్యం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్, జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నగర పర్యటన నేపథ్యంలో జోడుగుళ్ల పాలెం నుంచి గీతం కళాశాల, రుషికొండ ప్రాంతాల్లో బుధవారం కలెక్టర్ పర్యటించారు. జోడుగుళ్ల పాలెం - రుషికొండ మార్గంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రోడ్లపై వ్యర్థాలను తొలగించాలన్నారు. గుంతలను పూడ్చించాలని సూచించారు. సెంటర్ మీడియన్‌లలో ఒరిగిన గ్రిల్స్‌నకు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కూడళ్లలో నేతల విగ్రహాలకు ఉన్న ముసుగులు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఐల్యాండ్లు, ప్రధాన జంక్షన్‌లలో మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఎండిపోయిన మొక్కలను తొలగించి కొత్తవి నాటాలని డీడీహెచ్ దామోదరరావుకు సూచించారు. పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా చెత్త సేకరణ, తరలింపు పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాంతర పనులు జరగకుంటే ప్రయాణం నరకమే

- విశాఖ - భోగాపురం పనులపై అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్న నేపథ్యంలో విశాఖ నుంచి విమానాశ్రయం చేరుకోవడానికి సమాంతరంగా రహదారులు, ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. అసెంబ్లీలో బుధవారం మాట్లాడుతూ, విశాఖపట్నంలో హనుమంతవాక జంక్షన్, మధురవాడ ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ ప్రజలకు నరకప్రాయంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనుకున్న సమయం కంటే ముందుగానే విమానాశ్రయం పూర్తవుతున్నందున రహదారుల విస్తరణ, కనెక్టింగ్ రహదారులు, ఫ్లైఓవర్లు, బీచ్ వెంబడి ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. విశాఖకు ప్రధానమైన మెట్రో రైలు ప్రాజెక్ట్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని గుర్తుచేశారు. మెట్రోతో పాటు రహదారుల విస్తరణకు అవసరమైన భూముల సేకరణ ఎప్పుడు ప్రారంభించి, పనులు ఎప్పుడు చేపడతారనే అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని పురపాలక శాఖ మంత్రి నారాయణను కోరారు. ఉత్తరాంధ్రాకు గ్రోత ఇంజిన్ వంటి భోగాపురం విమానాశ్రయానికి సమాంతర మౌలిక వసతులు కల్పించకపోతే ట్రాఫిక్ సమస్యలు ఎక్కువవుతాయన్నారు.

వైభవంగా ఇగ్నో స్నాతకోత్సవం



విద్యార్థినికి పట్టా అందిస్తున్న ఆచార్య కె.రజనీ

ఎంవీపీ కాలనీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం 38వ స్నాతకోత్సవం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా జరిగింది. న్యూఢిల్లీలోని ఇగ్నో ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యా శాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆన్‌లైన్ ద్వారా విశాఖలోని ప్రసారం చేశారు. కాగా విశాఖలో జరిగిన కార్యక్రమానికి శ్రీకాకుళంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వ విద్యాలయం కులపతి ఆచార్య కె. రజనీ గౌరవ అతిథిగా పాల్గొని, విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించారు. ప్రాంతీయ కేంద్ర సీనియర్ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు సభాధ్యక్షత వహించారు. ఇగ్నో ఉప సంచాలకులు డాక్టర్ ఇ.కృష్ణారావు, పూర్వ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలు పాటించాలి



సదస్సులో పాల్గొన్న అధికారులు

సిరిపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : పురపాలక మంత్రిత్వ శాఖ ఇటీవల జారీ చేసిన 3,4,5 20 జీవోల మేరకు భవన నిర్మాణాలు, లేఅవుట్‌ల అభివృద్ధిలో నిబంధనలు పాటించాలని వీఎంఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డీసీపీ హరిదాసు, డీసీపీ రామోహన్, పీఓ మౌనిక తదితరులు ఆదేశించారు. బుధవారం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో డీటీసీపీ అధికారులు, ఎల్‌టీపీఎస్, ఇంజనీర్లు, ప్లానింగ్ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్త జీవోల్లో మార్గదర్శకాల్లో కొన్ని వెసులుబాట్లు కల్పించారని, లేఅవుట్‌కు 21 రోజుల్లో అనుమతి ఇవ్వాలన్నారు. నదులకు సమీపంలో అభివృద్ధి చేసే లేఅవుట్ల విషయంలో బఫర్ జోన్ 100 నుంచి 50 మీటర్లకు తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డీసీపీ హరిదాసు, డీసీపీ రామ్మోహన్, పీఓ మౌనిక, డీటీసీపీ ఆర్డీ పి.నాయుడు, పీసీపీఐఆర్ పీఓ చైతన్య, డీటీసీపీఓ నాయుడు, ఏపీఓ కిశోర్‌కుమార్, డీటీఈపీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావణి, జీవీఎంసీ ఏసీపీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సింహగిరి మాస్టర్‌ప్లాన్ మార్పు, చేర్పులపై అధ్యయనం

సింహాచలం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సింహగిరి మాస్టర్‌ప్లాన్‌లో మార్పు, చేర్పులపై టెక్నికల్ అడ్వైజరీ కమిటీ అధ్యయనం చేస్తోందని, కమిటీ సభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక సలహాదారు కొండలరావు అన్నారు. కమిటీ బుధవారం సింహగిరిపై చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకశాఖ ప్రణాళికలను భక్తుల అవసరాలకు అనుగుణంగా మలచుకుని కేంద్ర ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు యత్నిస్తున్నామన్నారు. క్షేత్రపాలకుడు బాలాత్రిపుర సుందరి సహిత త్రిపురాంతకస్వామి ఆలయాన్ని, గంగధార సమీపంలోని శ్రీసీతారామస్వామి దేవళాన్ని అభివృద్ధి చేయాలని సూచించామన్నారు. దుకాణ సముదాయం, లోవతోటలోని క్యూకాంప్లెక్స్, శిథిలావస్థలోని కేశఖండనశాల పాతభవనాన్ని, నూతనంగా నిర్మించదలచిన యాగశాల ప్రాంతాలను కమిటీ పరిశీలించింది. ఈ పర్యటనలో దేవదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప, పర్యాటకశాఖ ఈఈ రమణ, సింహాచల ఈఓ కె. సుబ్బారావు, ఈఈలు బి.రాంబాబు, డీజీ శ్రీనివాసరాజు, పలువురు ఏఈలు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ ఆభరణాల ఊరేగింపు



ఆభరణాలను ఊరేగిస్తున్న దృశ్యం

అల్లిపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అల్లిపురం 34వ వార్డు పరిధిలోని కెప్టెన్ రామారావు జంక్షన్ అచ్చియ్యమ్మపేటలో రేణుక యల్లమ్మ 25వ వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గౌరవ అధ్యక్షుడు పీలా వెంకట అప్పలనాయుడు ఇంటి వద్ద నుంచి అమ్మవారి ఆభరణాల ఊరేగింపు కార్యక్రమం మేళతాళాలతో జరిగింది. ఈ సందర్భంగా ఔత్సాహికులు వివిధ వేషధారణలతో అలరించారు. దేవాలయ ప్రాంగణం వద్ద విద్యుత్ దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వాసుపల్లి నారాయణ, పంపాన గణేష్,బొడ్డేటి ప్రసాద్, గనగళ్ల సత్య, కామేశ్వర శర్మ పాల్గొన్నారు.

గెడ్డల్లో చెత్త వేయొద్దు



మాధవధార గెడ్డను పరిశీలిస్తున్న జెడ్సీ రాము

మాధవధార, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 50వ వార్డు పరిధిలో చేపడుతున్న గెడ్డల నిర్వహణ పనుల్ని బుధవారం జోన్-5 జెడ్సీ బి.రాము పరిశీలించారు. వార్డులో ఇళ్ల నుంచి చెత్త సేకరణ విధానాన్ని తనిఖీ చేసిన ఆయన గెడ్డల్లో చెత్తలు పోగుపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పారిశుధ్య, జీవీఎంసీ సిబ్బందికి సూచించారు. పూడికలు పేరుకుపోకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో 50వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కూన వెంకటరావు, టీడీపీ విశాఖ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఎస్.వరప్రసాద్ పాల్గొన్నారు.

అలరించిన కవితలు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వేణు

సీతంపేట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సీతంపేట రాజేంద్రనగర్‌లోని ప్రిజం కళాశాల్లో సహృదయ సాహితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కవి సమ్మేళనం వైవిధ్యభరితమైన కవితలతో ఆహూతులను అలరించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రచయిత డాక్టర్ కె.జి.వేణు అధ్యక్షోపన్యాసం చేస్తూ కవిత్వానికి వస్తువు, అభివ్యక్తి రెండూ ముఖ్యమైనవన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా డాక్టర్ కేవీఎస్ మూర్తి, డాక్టర్ సూరపనేని విజయ కుమార్, డాక్టర్ డి.వి. సూర్యారావు తదితరులు మాట్లాడుతూ కవిత్వంలో విశేషాలు, ప్రముఖ కవుల రచనలు సమాజాన్ని ప్రభావితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ చిన సూర్యనారాయణ, కుప్పిలి భీమేశ్వరరావు, పీవీఆర్ కుమార్‌రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు గీత కార్మికుల మద్యం దుకాణాలకు లాటరీ

విశాఖపట్నం,మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గీతకార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలను గురువారం లాటరీ ద్వారా కేటాయించనున్నారు. జిల్లాలో 14 దుకాణాలకు 316 దరఖాస్తులు అందడంతో వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్‌లో కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో లాటరీ తీయనున్నట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ తెలిపారు. దరఖాస్తుదారులంతా అన్ని పత్రాలతో మధ్యాహ్నం రెండు గంటలకు వేదిక వద్దకు హాజరు కావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

... 5వ పేజీ తరువాయి

న్యూకాలనీ సాయిబాబా గుడి వద్ద చెట్టును ఢీకొన్నారు. ఈ ఘటనలో యశ్వంత్, సాయికుమార్‌లు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పరసలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు మృత్యువాత పడ్డారనే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, వారి స్నేహితులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. కంచరపాలెం ట్రాఫిక్ సీఐ దాశరథి నేతృత్వంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్.రాయవరం నుంచి నగరానికి వచ్చి...

ప్రమాదంలో మృతిచెందిన గొడుగు యశ్వంత్ కుమార్ కుటుంబ సభ్యులు ఎస్.రాయవరం నుంచి నగరానికి జీవనోపాధి నిమిత్తం వచ్చారు. సాయికుమార్ తండ్రి తిక్కవానిపాలెం సమీపంలో ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. సాయికుమార్, యశ్వంత్‌లు డీ మార్టు షాపింగ్ మాల్‌లో సరకులు డెలివరీ చేసే బాయ్స్‌గా పనిచేస్తున్నారు. యశ్వంత్‌కుమార్ తండ్రి గోపి, తల్లి జ్యోతి కూలిపనులతో జీవనం సాగిస్తున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు!

అక్రమంగా నిర్మించిన దిమ్మ తొలగించని వైనం

సీతమ్మధార, మార్చి 5 (ఆంధ్రజ్యోతి):నక్కవానిపాలెం ప్రజల ఆరాధ్య దేవత ఏడుగుళ్ల ముత్యాలమ్మ ఆలయం ఎదుట రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలంలో ఒక భవన నిర్మాణానికి సంబంధించివిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సిమెంట్ దిమ్మను అక్రమంగా ఏర్పాటు చేశారు. ఈ దిమ్మపై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే ఏడుగుళ్ల, ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాలకు వచ్చిన భక్తులకు విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. దీన్ని గుర్తించిన గ్రామ కమిటీ, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడుగుళ్ల, ముత్యాలమ్మ ఆలయం వెనుక భాగంలో పెద్ద బహుళ అంతస్తుల భవనాన్ని కొద్ది సంవత్సరాల క్రితం నిర్మించారు. ఆ భవనానికి సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మను భవనానికి చాలా దూరంగా ఏడుగుళ్ల ఆలయం ఎదుట భక్తులు వచ్చే దారిలో ఏర్పాటు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో గ్రామ కమిటీ ప్రతినిధులు ఏపీఈపీడీసీఎల్ ఏఈ గోపినాథ్‌కి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఆ సిమెంట్ దిమ్మ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించలేదని, ఇప్పటి వరకు ఎవరూ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ఎటువంటి దరఖాస్తు చేయలేదని గ్రామ కమిటీకి తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు గ్రామ కమిటీ అభ్యంతరం తెలిపినందున అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు.



నక్కవానిపాలెం ఏడుగుళ్ల ముందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం సిమెంట్ దిమ్మ

తొలగించరేం?

గ్రామకమిటీ ఇచ్చిన వినతిపత్రం పరిశీలించిన ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు స్పందించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని జీవీఎంసీ ఏసీపీని ఆదేశించారు. చాలా రోజులు అవుతున్నప్పటికీ జీవీఎంసీ జోన్-3 ఏసీపీ తనకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంతవరకు ఆ దిమ్మ తొలగించకపోవడానికి కారణం అంతుపట్టడం లేదు. తెరవెనుక మంత్రాంగం నడుపుతున్నారేమోనని ప్రజలు అనుమానిస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు చేయడమేమిటని ప్రశ్నిస్తున్నారు. భక్తులు ఆలయానికి వెళ్లే దారిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ఉద్దేశించిన సిమెంట్ దిమ్మను తక్షణమే తొలగించాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

ఆహార నియమాలతో ఆరోగ్యం



సదస్సులో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ మంజుల

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో మహిళా సాధికారిత విభాగం, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ వుమెన్స్ స్టడీస్ సంయుక్తంగా బుధవారం విద్యార్థినులకు పీసీవోడీ, ఒబిసిటీ లపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల మాట్లాడుతూ మంచి ఆహార నియమాలు పాటించడం ద్వారా పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్ (పీసీవోడీ), ఊబకాయం (ఒబిసిటీ) వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచించారు. ప్రతిరోజు యోగాసన సాధన ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని పేర్కొన్నారు. యోగా థెరపిస్ట్ సీహెచ్.పుష్పలత మాట్లాడుతూ యోగా వలన కలిగే అనేక ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ ఎస్.అనురాధ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కె.ఎల్.శిరీషా, డాక్టర్ ఎల్.లావణ్య, డాక్టర్ బి.హైమావతి, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ గీతాంజలి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్మయి, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ వుమెన్స్ స్టడీస్ ప్రతినిధి డాక్టర్ కె.రవికుమార్ పాల్గొన్నారు.

డీఆర్‌ఎం తనిఖీలు



అధికార బృందంతో కలిసి యార్డును పరిశీలిస్తున్న డీఆర్‌ఎం లలిత్ బొహ్రా

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే మార్షలింగ్ యార్డులో డీఆర్‌ఎం లలిత్ బొహ్రా బుధవారం తనిఖీలు చేపట్టారు. రిసెప్షన్ యార్డు, డిస్పాచ్ యార్డు, ఓర్ ఎక్స్ఛేంజి యార్డులలో పర్యటించి సంబంధిత అధికారులతో పలు అంశాలను సమీక్షించారు. సరకు రవాణా నెట్‌వర్కుకు సంబంధించి కీలకపాత్ర పోషిస్తున్న మార్షలింగ్ యార్డులో అన్ని విభాగాల సమర్థతపై చర్చించారు. యార్డులలో మౌలిక సదుపాయాలు, భద్రత చర్యలు అత్యున్నత ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం రిసెప్షన్, డిస్పాచ్ యార్డులకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ క్యాబిన్‌ను తనిఖీ చేసి అక్కడి సిబ్బందితో వివిధ అంశాలపై సంభాషించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం



అతిథులతో జీఏఆర్‌ఎంఎఫ్‌సీ, గోల్డెన్ ఈగల్ ఆటగాళ్లు

విశాఖపట్నం స్పోర్ట్సు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో వీఎఫ్‌సీ నిర్వహిస్తున్న 9ఎ సైడ్ సీనియర్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలను స్థానిక కార్పొరేటర్ వి.భాస్కరరావు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విశేష ఆదరణ ఉన్న ఫుట్‌బాల్ పోటీలకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి, స్పోర్ట్సు కోటాలో ఉద్యోగవకాశాలు కల్పిస్తే పూర్వ వైభవం వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుల్లిపల్లి ఆనందరావు, టోర్నీ నిర్వాహకులు సుధీర్, శివ, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు జరిగిన మ్యాచ్‌ల్లో మరిడిమాంబ ఎఫ్‌సి 2-0 గోల్స్‌తో టీసీఎఫ్ఏపై, జీఏఆర్‌ఎంఎఫ్‌సి 4-0 గోల్స్‌తో గోల్డెన్ ఈగల్‌పై, బ్లూ స్టార్ 2-0 గోల్స్‌తో లీడర్స్ ఎఫ్‌సిపై, శ్రీధర్ ఎఫ్‌సీ 2-0 గోల్స్ తేడాతో విజ్డీస్ ఎఫ్‌సీపై గెలుపొందాయి.

నేటి నుంచి నవగ్రహాల ప్రతిష్ఠ ఉత్సవాలు

మురళీనగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఏఎస్సార్ నగర్‌లోని శ్రీ ఉమా రామలింగేశ్వరాలయంలో నూతనంగా నిర్మించిన నవగ్రహాల ప్రతిష్ఠ ఉత్సవాలు మూడు రోజులు నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ పెద్దలు తెలిపారు. గురువారం నుంచి శనివారం వరకు ఉత్సవాలు చేపట్టనున్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు గణపతి పూజ ప్రతిష్ఠా సంకల్పం, క్షేత్ర పాలక మండపారాధన, నవగ్రహ మండపారాధన చేపట్టనున్నారు. 7న ఉదయం 8 గంటలకు వేద పారాయణ మండప పూజా కార్యక్రమాలు, దుర్గా హోమం నిర్వహిస్తారు. సాయంత్రం హోమం, నవగ్రహాలకు ధాన్యాభిషేకం, ఆలయ అభివృద్ధి, గ్రామ రక్ష కోసం అష్టలక్ష్మి పూజల్లో ఏఎస్సార్ నగర్ గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పూలు, నూతన వస్త్రాలతో నవగ్రహ విగ్రహాలకు పూజలు చేస్తారు. శనివారం విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు జరుగుతాయి. మహా పూర్ణాహుతి, మహా సంప్రోక్షణ తర్వాత నవగ్రహ దర్శనం కల్పించనున్నట్లు గ్రామ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

బెస్ట్ ఫిజిక్ టోర్నీకి ఏయూ జట్టు



ఎంపికైన ఏయూ జట్టు సభ్యులతో క్రీడారంగ ప్రముఖులు

విశాఖపట్నం స్పోర్ట్సు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బెస్ట్ ఫిజిక్ చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టును బుధవారం ప్రకటించారు. కేరళలోని శ్రీ శంకరాచార్య యూనివర్సిటీ ఆఫ్ సాంస్క్రిట్‌లో జరిగే ఈ టోర్నీలో జీవీఎస్ఎస్.సత్య బాలాజీ, పొందర ఓం, కర్రా బాలు, పి.జశ్వంత్, డి.గోపీచంద్, కె. సాయి రామాచారి, పి.దుర్గాప్రసాద్, డి.సునీల్ ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ జట్టుకు బుల్లయ్య కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్‌వోడీ డాక్టర్ వై.శ్రీనివాస్ కోచ్ కమ్ మేనేజర్‌గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీ.పి.రాజశేఖర్ బుధవారం తన చాంబర్‌లో జట్టు సభ్యులను అభినందించి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, వ్యాయామ విద్య క్రీడాశాస్త్ర సంచాలకుడు ఆచార్య ఎన్.విజయ్‌మోహన్, విభాగాధిపతి డాక్టర్ ఎ.పల్లవి, డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

18న జీవీఎంసీ బడ్జెట్ సమావేశం?

... 5వ పేజీ తరువాయి

ఎం.ఎన్.హరేంధిరప్రసాద్‌తో బుధవారం మేయర్ గొలగాని హరివెంకటకుమారి, అధికారులు చర్చించారు. ఈనెల 18న బడ్జెట్ సమావేశం ఏర్పాటుచేయాలనుకుంటున్నట్టు అధికారులు వివరించగా, ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఆలోగా జీవీఎంసీకి కొత్త కమిషనర్‌ను నియమిస్తే ఇబ్బంది లేదని, లేనిపక్షంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా తానే హాజరవుతానని స్పష్టంచేయడంతో అధికారులు బడ్జెట్ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభించారు. అలాగే ఈనెల 21న జీవీఎంసీ సర్వసభ్య సమావేశం (కౌన్సిల్) ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు. కార్పొరేటర్లంతా కౌన్సిల్ సమావేశంలో చర్చించేందుకు అవసరమైన అంశాలను పంపించాలని అధికారులు విజ్ఞప్తిచేశారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈనెల 18న బడ్జెట్ సమావేశం, 21న సర్వసభ్య సమావేశం జరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

మహిళలు హక్కులను కాపాడుకోవాలి

సీతంపేట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అనేక ఉద్యమాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న మహిళల హక్కులను కాపాడుకోవలసిన సమయం ఆసన్నమైందని పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు ఎం.లక్ష్మి అన్నారు ద్వారకానగర్‌లోనిపౌరగ్రంథాలయంలో అంతర్జాతీయ శ్రామిక మహిళల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళలతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.లక్ష్మి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం ప్రతి మహిళ పోరాడాలని పిలుపునిచ్చారు. పురుషులు, మహిళలు సమానమేనని, అన్ని రంగాల్లో మహిళలు ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని తీసుకువచ్చి మహిళలు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాసే కుట్ర పన్నిందన్నారు. అందువల్ల మహిళలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇందిరా, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలనాగమ్మ, భారత నాస్తిక సమాజం జిల్లా కార్యదర్శి వై.నూకరాజు, పద్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ నాయకురాలు ఎం.లక్ష్మి

నేటి నుంచి బ్రహ్మపూర్ రైలు తాత్కాలికంగా రద్దు

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఖుర్దా డివిజన్‌లో వివిధ కారణాల రీత్యా ఈ నెల 6, 7 తేదీల్లో విశాఖ-బ్రహ్మపూర్ ఎక్స్‌ప్రెస్‌ను (18526), తిరుగు ప్రయాణంలోని బ్రహ్మపూర్-విశాఖ ఎక్స్‌ప్రెస్‌ను (18525) ఈ నెల 7, 8 తేదీల్లో తాత్కాలికంగా రద్దు చేశామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

పాసింజర్ రైళ్ల గమ్యాల కుదింపు

సాంకేతిక కారణాల దృష్ట్యా విశాఖ-పలాస మధ్య రాకపోకలు సాగించే పాసింజర్ రైళ్లను తాత్కాలికంగా శ్రీకాకుళం రోడ్డు వరకు నడిచే విధంగా గమ్యాలను కుదించామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. దీంతో విశాఖ-పలాస పాసింజర్ (67289) రైలు ఈ నెల 9 నుంచి 16 మధ్య (శుక్ర, ఆదివారం మినహా) విశాఖ నుంచి శ్రీకాకుళం రోడ్డు వరకు, తిరుగు ప్రయాణంలోని పలాస-విశాఖ పాసింజర్ (67290) ఈ నెల 9 నుంచి 16 మధ్య (శుక్ర, ఆదివారం మినహా) శ్రీకాకుళం రోడ్డు స్టేషన్ నుంచి బయలుదేరి విశాఖ చేరుతుంది. శ్రీకాకుళం రోడ్డు, పలాస మధ్య రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశామన్నారు. విశాఖ-విజయనగరం పాసింజర్ (67257) రైలు ఈ నెల 9 నుంచి 16 వరకు (ప్రతి గురువారం మినహా), తిరుగు ప్రయాణంలోని విజయనగరం-విశాఖ పాసింజర్ (67258) ఈ నెల 9 నుంచి 16 వరకు (ప్రతి శుక్రవారం మినహా) యథావిధిగా విశాఖ-విజయనగరం మధ్య రాకపోకలు సాగించేలా పునరుద్ధరించామన్నారు.

దయాల్‌నగర్‌లో గూండారాజ్

... 5వ పేజీ తరువాయి

చదునుగా మారిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని తమ కుటుంబ సభ్యులకు వాటాలుగా పంచుకున్నారు. వారు నిర్మించుకున్న షెడ్/పాకలకు కరెంట్ మీటరుతోపాటు ఇంటి పన్ను అసెస్‌మెంట్‌లు జారీ అయిపోయాయి. అలాంటివారిలో కొందరు కాలక్రమేణా తమ షెడ్/పాకలను తొలగించి ఆ స్థానంలో పక్కా ఇళ్లను నిర్మించుకోవడం మొదలుపెట్టారు. వారిని చూసి ఇతర ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో ఉండేవారు, పనులకోసం గాజువాక వచ్చినవారు కొండవాలులో ఆక్రమిత స్థలాలను నామమాత్రపు ధరకు కొనుగోలు చేసుకుని షెడ్లు నిర్మించుకోవడం పెరిగింది. అదంతా ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉండడంతో రెవెన్యూశాఖ అధికారులు అప్పుడప్పుడు వెళ్లి ఆక్రమణలను తొలగిస్తుండేవారు. నివాసాలు ఏర్పాటుచేసుకున్నవారు వారిని ఏదోరకంగా మేనేజ్ చేసుకుంటూ వస్తున్నారు. అయితే 2019 ఎన్నికల తర్వాత దయాల్‌నగర్ కొండపై పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వైసీపీ నేత కుమారుడు కొండపై పెత్తనం చేయడం మొదలుపెట్టారు. కొండపై అంతా ప్రభుత్వ భూమి కావడంతో అక్కడ నిర్మాణాలు చేసుకోవాలంటే ఎవరైనా తనను కలవాల్సిందేనని హుకుం జారీ చేశారు. తనకు తెలియకుండా ఎవరైనా ఇల్లు నిర్మిస్తే జీవీఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులను ఉసిగొల్పి నిర్మాణపనులను అడ్డుకునేవారు. వంద గజాల స్థలంలో ఇల్లు కడుతున్నట్టయితే ఆ స్థలం కనీసం రూ.20 లక్షలు ఖరీదుచేస్తుంది కాబట్టి, అందులో సగం తనకు ఇవ్వాలని డిమాండ్ చేసేవారు. ఇవ్వకపోతే తన మనుషుల ద్వారా వారిని తన ఇంటికి పిలిపించుకుంటారు. ఇంట్లోకి ప్రవేశించే ముందు అతని మనుషులు బాధితుడి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని, లోపలకు పంపించి గేట్లు వేసేస్తారు. అర్ధరాత్రి వరకు అక్కడే నిర్బంధిస్తా. తనమాట వినకపోతే ఇల్లు కట్టుకోవడం పక్కనపెడితే, ప్రాణాలతో ఉండడం సాధ్యం కాదని బెదిరించడం, చేయి చేసుకోవడం చేస్తుండేవారు. దాంతో బాధితులు భయభ్రాంతులకు గురై ఆయన అడిగినంత ఇవ్వసాగారు.

గత నాలుగేళ్లలో రూ.పది కోట్లు వసూలు

దయాల్‌నగర్ కొండపై వైసీపీ నేత కుమారుడు గత నాలుగేళ్లలో దాదాపు రూ.పది కోట్లు వరకు వసూలు చేసినట్టు స్థానికులు చెబుతున్నారు. గత నాలుగేళ్లలో కొండపై నిర్మించిన ప్రతి ఇంటి నుంచి రూ.ఐదు లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ వసూలుచేసినట్టు ఆరోపిస్తున్నారు. నూకాలమ్మగుడి సమీపంలో సుమారు వంద గజాల స్థలాన్ని వేరొకరికి రూ.16 లక్షలకు స్వయంగా ఆయనే విక్రయించారని స్థానికులు చెబుతున్నారు.

బోర్‌వెల్స్‌లో పనిచేస్తున్న ఒక వ్యక్తి చాలాకాలం కిందట దయాల్‌నగర్ పెట్రోల్‌బంకు వెనుక కొండవాలులో షెడ్ వేసుకుని కుటుంబంతో నివాసం ఉంటున్నారు. షెడ్ స్థలంలో పక్కా ఇల్లు నిర్మించుకుంటుంటే హిట్లర్ (వైసీపీ నేత కుమారుడికి దయాల్‌నగర్ కొండ ప్రాంతవాసులు పెట్టుకున్న పేరు) అక్కడకు తన మనుషులతో వెళ్లి ఆ స్థలం విలువ రూ.20 లక్షలు ఉంటుంది కాబట్టి, తనకు రూ.పది లక్షలు ఇచ్చి నిర్మాణం చేసుకోవాలని పనులను అడ్డుకున్నారు.

బియ్యపువానిపాలెం సమీపంలో కొండవాలులో ఒక వ్యక్తి చాలా ఏళ్ల కిందట ఒకరి నుంచి రూ.ఆరు లక్షలకు 200 గజాల స్థలం కొనుక్కొన్నాడు. ఆ స్థలంలో ఇటీవల ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా హిట్లర్ అడ్డుకుని సగం తనకు ఇవ్వాల్సిందేనంటూ రెవెన్యూ అధికారుల ద్వారా నిర్మాణాన్ని నిలిపివేయించారు.

దయాల్‌నగర్ వాటర్‌ట్యాంక్ వద్ద సుమారు వంద గజాల స్థలాన్ని ఒక కుటుంబం సుమారు 15 ఏళ్ల నుంచి ఆధీనంలో ఉంచుకుంది. ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసేందుకు వారు సిద్ధపడగా, రెవెన్యూ అధికారులను పంపించి ఆ స్థలంలో నిర్మాణం చేయకూడదని బెదిరించారు. ఆ స్థలాన్ని హిట్లర్ తాజాగా వేరొకరికి రూ.10 లక్షలకు విక్రయించి ఇల్లు కట్టుకోవచ్చునని అభయం ఇవ్వడంతో బుధవారం నుంచి ఆస్థలంలో పనులు ప్రారంభించారు. కొండపై వాటర్‌ట్యాంక్ పక్కన ఒకరు ఇంటి నిర్మాణం ప్రారంభించగా వారిని తన ఇంటికి పిలిచి రూ.నాలుగు లక్షలు కప్పం ఇచ్చిన తర్వాత అనుమతిచ్చాడు. ఇల్లు నిర్మాణం పూర్తయిన తర్వాత గృహప్రవేశం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా, సదరు హిట్లర్ మళ్లీ ఇంటి యజమానిని పిలిచి తనకు మరో రూ.రెండు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తాను ఇంక ఇచ్చుకోలేనని ఇంటి యజమాని చేతులెత్తేయడంతో రెవెన్యూ అధికారులను, వార్డు ప్లానింగ్ సెక్రటరీని పంపించి కొత్తగా నిర్మించిన ఇంటిని పాక్షికంగా కూలగొట్టించడం విశేషం.

రిజిస్ట్రార్ కార్యాలయాలకు అద్దె కష్టాలు

... 5వ పేజీ తరువాయి

మారిపోవాలని అనుకున్నా...కొత్తగా ఎవరూ అద్దెకు ఇవ్వడానికి ముందుకురావడం లేదు. ప్రస్తుతం మధురవాడ కార్యాలయానికి నెలకు రూ.24 వేలు, ద్వారకానగర్ కార్యాలయానికి రూ.25 వేలు, గోపాలపట్నంకి రూ.57 వేలు, పెందుర్తికి రూ.48 వేలు, పెదగంట్యాడకు రూ.41 వేలు, సూపర్ బజారుకు రూ.1.25 లక్షలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి రూ.77 వేలు అద్దె చెల్లిస్తున్నారు. కొన్ని కార్యాలయాలకు 2023 మే నెల నుంచి అద్దెలు కట్టడం లేదు. మరికొన్నింటికి 2023 జూలై నుంచి అద్దెలు ఇవ్వలేదు. ఇంకో రెండు నెలలు ఆగితే రెండేళ్ల అద్దె బకాయి పడినట్టు అవుతుంది. జిల్లా మొత్తం చూసుకుంటే 2025 ఫిబ్రవరి నాటికి రూ.84 లక్షల బకాయిలు ఉన్నాయి.

ఆస్తి పన్ను కూడా బకాయి...

జిల్లాలో గాజువాక, భీమునిపట్నం కార్యాలయాలు సొంత భవనాల్లోనే నడుస్తున్నాయి. వాటికి ప్రతి ఆరు నెలలకు ఆస్తి పన్ను చెల్లించాలి. వాటికి కూడా నిధులు ఇవ్వడం లేదు. ఈ రెండు కార్యాలయాలకు కలిపి సుమారు రూ.15 లక్షల వరకు ఆస్తిపన్ను కట్టాల్సి ఉంది. జిల్లా అధికారులు అమరావతికి లేఖలు పంపుతున్నా పెద్దగా స్పందన కనిపించడం లేదు.

ఎనిమిది సార్లు ఆస్తిపన్ను పెంచారు... మీరు అద్దె పెంచరా?

పెందుర్తిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శానాపతి రామలక్ష్మి అనే ఆమె తన భవనంలో కొంతభాగం 2007లో అద్దెకు ఇచ్చారు. 2016లో ఒకసారి అద్దె పెంచారు. ఆ తరువాత ఇప్పటి వరకూ అద్దె పెంచలేదు. దీనిపై ఆమె సబ్ రిజిస్ట్రార్‌తో పాటు రెవెన్యూ శాఖ మంత్రికి రెండు రోజుల క్రితం లేఖ రాశారు. 2016 నుంచి ఇప్పటివరకూ ఆస్తి పన్ను ఎనిమిది సార్లు పెంచారని, అద్దె మాత్రం పెంచడం లేదని ఆరోపించారు. అద్దె బకాయిలు ఇవ్వడంతో పాటు అద్దె పెంచాలని, లేదంటే ఖాళీ చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. దీనినే నోటీసుగా భావించాలని పేర్కొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల కుదింపు!

... 5వ పేజీ తరువాయి

వందకు 30 మందిని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత మూడు రోజులుగా కాంట్రాక్టర్లను పిలిచి నేరుగా వారికే చెబుతున్నారు. మీ దగ్గర ఎంత మంది పనిచేస్తున్నారో చూసుకొని, అందులో వందకు 30 మంది చొప్పున ఆపేయాలని ప్లాంటు మానవ వనరుల విభాగం సూచించింది. ఎవరిని తీసేస్తారో మీ ఇష్టం...అని వారికే వదిలేసింది. ఈ నెల ఏడో తేదీన అందరికీ వేతనాల స్లిప్పులు ఇస్తారని, ఆ తరువాత కొత్త నెల స్లిప్పులు తయారవుతాయి కాబట్టి అప్పటికి కుదించిన కార్మికులే ఉండాలని స్పష్టంచేశారు. దాంతో సుమారు 2,500 మందిని తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంట్రాక్టర్లకు ఏమి చేయాలో అర్థం కాక యూనియన్ నాయకులతో సంప్రతిస్తున్నారు. కార్మికుల సంఖ్య తగ్గించాలని చాలా కచ్చితంగా చెప్పారని, ఆ మేరకే వేతనాలు ఇస్తామని తెలిపారని, తగ్గించక తప్పదని వాపోతున్నారు. ఇతర రాష్ట్రాల వారిని, తీసేసినా తిరగబడని వారిని గుర్తించి తొలి దశలో తప్పించాలని చూస్తున్నారు. ఈ విషయంలో కార్మిక సంఘ నాయకులు కూడా బయటకు మాట్లాడడం లేదు. ఇటీవల యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వడంతో పిలిచి చర్చలు జరిపింది. ఈ నెల 11న మరో సమావేశం ఉంది. ఈలోగానే కాంట్రాక్టు కార్మికులను తీసేయాలని చూస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులను భారీ సంఖ్యలో తగ్గిస్తే ప్లాంటులోని వివిధ విభాగాల్లో నిర్వహణ పనులు మరింత దిగజారిపోతాయని, ఏ పనీ సకాలంలో పూర్తి చేయడానికి అవకాశం ఉండదని అధికార వర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. స్టీల్‌ప్లాంటుకు ఆర్థిక సాయం చేయడం వరకే దృష్టిపెట్టిన ప్రజా ప్రతినిధులు...ఇతర అంశాలను పట్టించుకోవడం లేదు. తక్షణమే యాజమాన్య నిర్ణయాలపై స్థానిక ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటుచేసి, తగిన సూచనలు చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

బండారు చిట్టిబాబు మృతికి కళాకారుల సంతాపం

డాబాగార్డెన్స్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): లలిత సంగీతానికి జీవం పోసిన కళాకారుడు బండారు చిట్టిబాబు మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటని పలువురు కళాకారులు సంతాపం వ్యక్తం చేశారు. ఆకాశవాణి మొదటి శ్రేణి కళాకారుడిగా ఎంతో మందికి సంగీత జీవితాన్ని ప్రసాదించారన్నారు. ఆకాశవాణిలో వెయ్యికిపైగా లలిత గీతాలకు బాణీలు సమకూర్చిన బండారు చిట్టిబాబు కళాప్రవీణ తదితర అవార్డులు అందుకున్నారని గుర్తుచేసుకున్నారు. ఆయన కళా రంగానికి అందించిన సేవలు ఎన్నడూ మరవలేనివని కొనియాడారు. ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు కళాకారులు చెన్నా తిరుమలరావు, ఎం.వి.రాజశేఖర్, సీహెచ్.సత్యనారాయణ తెలిపారు..

ఇంటర్ పరీక్షలు రాసిన 11 మంది ఖైదీలు

ఆరిలోవ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న 11 మంది ఖైదీలు బుధవారం ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసినట్టు కేంద్రకారాగార సూపరింటెండెంట్ మహేశ్‌బాబు తెలిపారు. ఈ పరీక్షలు ఈ నెల 3 నుంచి ప్రారంభమయ్యాయి. జైలులో ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ ఏర్పాటు చేసిన కేంద్రంలో పరీక్షలకు ఖైదీలు హాజరవుతున్నట్టు సూపరింటెండెంట్ తెలిపారు.

28న డాక్ పెన్షన్ అదాలత్

ఎంవీపీ కాలనీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఎంవీపీ కాలనీలో ఈ నెల 28న నిఆర్ఎంఎస్ డివిజనల్ స్థాయి 103వ డాక్ పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్టు కార్యాలయ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలనుంచి ఆర్ఎంఎస్‌కు సంబంధించిన పోస్టల్ సర్వీస్, పెన్షన్‌లపై ఫిర్యాదులు పరిష్కరించేందుకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. మెయిల్స్, స్పీడ్ పోస్టు, పార్శిల్స్, మనీ ఆర్డర్‌లు తదితర సమస్యలతో వినియోగదారులు రావచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పరిధిలోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదులను ఈ నెల 15లోగా ఆర్ఎంఎస్ డాక్, పెన్షన్ అదాలత్ పేరుతో అడ్మినిస్ట్రేటివ్ కాంప్లెక్స్ ఎంవీపీ బస్ డిపో, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నం 530 017 చిరునామాకు పంపించాలని కోరారు.

ఎన్ఎంయూఏ వ్యవస్థాపకునికి నివాళి



రామ్మోహనరావు చిత్రపటం వద్దనివాళి అర్పిస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు

ద్వారకాబస్‌స్టేషన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు, రాజీవ్‌రత్న అవార్డు గ్రహీత దివంగత పి.రామ్మోహనరావు 20వ వర్ధంతిని బుధవారం మద్దిలపాలెం ఎన్ఎంయూఏ కార్యాలయంలో నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి పీవీవీ మోహన్, ఇతర యూనియన్ నాయకులు రామ్మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామ్మోహన్‌రావు ఆర్టీసీ కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఫ్రాన్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేఎస్ఎన్ మూర్తి, డివిజనల్ కార్యదర్శి ఏకే శివాజీ, మద్దిలపాలెం డిపో శాఖ అధ్యక్షుడు ఎం.ఈశ్వరరావు, కార్యదర్శి పి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **శబ్దం:** సంగం, శారద, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ- 2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక),
- **మజాకా:** శ్రీ వెంకటేశ్వర-1, రమాదేవి, శ్రీరామా, గోకుల్, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం),
- **డ్రాగన్:** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి),
- **తండేల్:** శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, నరసింహ (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ)
- **సంక్రాంతికి వస్తున్నాం:** మెలోడి, జగదాంబ, కాంతి, శ్రీనరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
- **డాకు మహారాజ్:** శరత్, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **గేమ్ ఛేంజర్:** మెలోడి, సంగం, కామేశ్వరి, కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 14, వంకాయలు (తెలుపు) 28, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 44, పచ్చిమిర్చి 26, కాకరకాయలు 40, బీరకాయలు 54, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 18, క్యాబేజి 12, క్యారెట్ 28 దొండకాయలు 34, బంగాళదుంపలు 15, అరటికాయ 6, మునక్కాడలు (కిలో) 60, అల్లం 50, బరబాటి 36, ముల్లంగి 2, నిమ్మకాయలు (కిలో) 90, బద్దచిక్కుడు 34, దోస కాయలు 20, వెల్లుల్లి 110, కొబ్బరికాయ 25, బీన్స్ 36, కీరదోస 32, కాప్సికమ్ 38, పొట్లకాయ 28, చేమదుంపలు 38 చిలగడదుంపలు40, కంద 64, దేముడు చిక్కుడు 60, గోరుచిక్కుడు 36, కూర పెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 15, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడి కాయ 30, కర్రపెండలం 22, మామిడి అల్లం 64, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	435
విజయనగరం	439
శ్రీకాకుళం	439

చికెన్ ధరలు

బ్రాయ్లర్

రైతు ధర	95
లైవ్ ధర	115
విత్ స్కిన్	200
స్కిన్‌లెస్	210



టీటీడీ కూడలి వద్ద చురుగ్గా సాగుతున్న పనులు



గోవింద నామాలతో ఎంవీపీ కాలనీలోని టీటీడీ కూడలి (నమూనా)

టీటీడీ సర్కిల్‌కు ఆధ్యాత్మిక శోభ

- చురుగ్గా సాగుతున్న పనులు
- మూడు వారాల్లో పూర్తయ్యే అవకాశం
- గోవింద నామాలతో తీర్చిదిద్దుతున్న వైనం

ఎంవీపీ కాలనీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రధాన కూడళ్లను స్మార్ట్ సిటీ నిధులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగా ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద ఉన్న సర్కిల్‌ను పూర్తి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే ఇది టీటీడీ కూడలిగా పేరొందడంతో ఆ పేరుకు తగ్గట్టే తీర్చిదిద్దాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు నాలుగు రోడ్ల మధ్యలో గోవింద నామాలతో సుందరంగా నిర్మాణాలు చేపడుతున్నారు. కొద్దిరోజులుగా ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటివరకు దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. మరో మూడు వారాల్లో అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ కూడలి నిర్మాణానికి రూ.1.44 కోట్లు వెచ్చిస్తున్నారు. గతంలో ఇక్కడ సాధారణ సర్కిల్ ఉండేది. తాజాగా చుట్టూ తవ్వి, స్టోన్లతో రోడ్డు నిర్మించారు. ఈ పనుల వల్ల ట్రాఫిక్‌కు కొంతమేర అంతరాయం నెలకొంటోంది. అయితే ఆధ్యాత్మిక కూడలిగా తీర్చిదిద్దే క్రమంలో ఇబ్బందులు ఎదురైనా సమస్య లేదని స్థానికులు చెబుతున్నారు. ఇటు ఇసుకతోట నుంచి, అటు బీచ్ రోడ్డు నుంచి వచ్చేటప్పుడు సుదూరం నుంచి ఇరువైపులా సాక్షాత్కరించేలా శంఖు, చక్ర, నామాలను ఏర్పాటు చేసి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. వాటితో పాటు వాటర్ ఫౌంటైన్లు, విద్యుత్ దీపాలను అమర్చనుండడంతో ఆధ్యాత్మికతతో పాటు ఈ సర్కిల్ ఆహ్లాదకరంగా రూపుదిద్దుకుంటుందని స్థానికులు భావిస్తున్నారు. ముఖ్యంగా టీటీడీ కల్యాణ మండపంలో వివాహ వేడుకలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విరివిగా జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలోనే ఇక్కడ శంఖు, చక్ర, నామాలతో తీర్చిదిద్దడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జీవోలు 21, 31లను రద్దుచేయాలి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

సిరిపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లకు సమస్యాత్మకంగా మారిన జీవోలు 21, 31లను రద్దుచేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం (ఏఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటోడ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సీఎం చంద్రబాబు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాహన మిత్ర రూ.15 వేలు, జీవోలు 21, 31 సవరిస్తామని డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేస్తామని వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ అమలు చేస్తానని ఇచ్చిన హామీలు అమలుకాలేదన్నారు. పెరిగిన డీజిల్, పెట్రోల్, సీఎన్జీ గ్యాస్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, ఊబర్, ఓలా, రాపిడో వాహనాలకు ప్రభుత్వ అనుమతి ఇచ్చి ఆటో అండ్ మోటార్ కార్మికులకు ఆదాయం లేకుండా చేస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు బీసీహెచ్ మసేను, ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి, ఎస్‌కే రెహమాన్, అచ్యుతరావు, మన్మథరావు, రమణ, కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని అసోసియేషన్‌కు అప్పగించండి

- జోనల్ కమిషనర్‌కు భానునగర్ వాసుల వినతి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భానునగర్ వాసులు

వెంకోజీపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నగరం నడిబొడ్డున రూ.కోట్లు విలువ చేసే స్థలాన్ని జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారని, దానిని అసోసియేషన్‌కు అప్పగించాలని భానునగర్ వాసులు బుధవారం జెడ్సీ శివప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. సీతమ్మధార నుంచి వెంకోజీపాలెం వరకు రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లను కోల్పోయిన 127 మందికి 16వ వార్డులోని భానునగర్‌లో 1988-89 కాలంలో స్థలాలిచ్చారు. ఈ లేఅవుట్‌లో 450 గజాలను పార్కు స్థలంగా కేటాయించారు. ఈ క్రమంలో స్థానికులు దీనిని కబ్జా చేశారు. ఈ విషయమై కాలనీ వాసులు హైకోర్టుకు వెళ్లి డిక్రీ పొందారు. మూడేళ్ల క్రితమే హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ అధికారులు ఈ స్థలంలో సగానికి ఫెన్సింగ్ వేసి, బోర్డును ఏర్పాటుచేశారు. మిగిలిన స్థలం కబ్జాదారుల చేతిలోనే ఉంది. దీనిపై ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో విన్నవించినా ఫలితం కనిపించలేదు. దీంతో జెడ్సీని ఆశ్రయించారు. స్పందించిన జెడ్సీ ఆ స్థలంలో శుక్రవారం సర్వే జరుపుతామని, ఆక్రమణలను తొలగించి, అసోసియేషన్‌కు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. జెడ్సీని కలిసిన వారిలో వంకా శివశంకర్, జి.వామనమూర్తి, కాంతం, మణి, దేవి, దేవుడమ్మ, లక్ష్మి, హైమ, తదితరులున్నారు.

జాతీయ సమైక్యతా శిబిరంలో ఏయూ విద్యార్థుల ప్రతిభ

వెంకోజీపాలెం, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లఎస్ఓఏ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో ఏయూ వలంటీర్ల బృందానికి నృత్యంలో ప్రథమ బహుమతి లభించింది. అలాగే, డిబెట్‌లో వై.సాయి ప్రణతి మొదటి బహుమతిని, వ్యాస రచనలో కె.లక్ష్మీ ప్రసన్న రెండో బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా బుధవారం ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ తన కార్యాలయంలోఎన్ఎస్ఎస్ వలంటీర్లను, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎన్ఎస్ఎస్ అధికారి జి.గౌరీశంకరరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరినాథ్ పాల్గొన్నారు.



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న వీసీ రాజశేఖర్

వెబ్‌నార్‌లో పాల్గొన్న వీసీ

వెంకోజీపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్‌రెడ్డి , రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అనంతరం విభిన్న అంశాలపై వర్చువల్ సమావేశాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం డీఎస్‌టీ, యూజీసీ తదితర విభాగాలు సంయుక్తంగా ఉపాధి కల్పనపై వెబ్‌నార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించారు. ఏయూ నుంచి వీసీ, రిజిస్ట్రార్‌లతో పాటు డీన్‌లు కె.బసవయ్య, ఆచార్య పి.మల్లికార్జునరావు, ఆచార్య వజీర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్లాష్‌మాబ్‌ను తిలకిస్తున్న విద్యార్థులు



ఫ్లాష్‌మాబ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు

ఉత్సాహంగా ఉమెన్స్ డే ఫ్లాష్ మాబ్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ విద్యార్థులు బుధవారం ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం లా కళాశాల ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాదిగా విద్యార్థులు హాజరయ్యారు. సమాజంలో స్త్రీ పాత్ర, మహిళలను గౌరవించే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్న దృశ్యం

సందడిగా బయో డైవర్సిటీ పార్కు వార్షికోత్సవం



అవగాహన కల్పిస్తున్న జ్యోతికుమారి, రామమూర్తి తదితరులు

పెదవాల్తేరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): డాల్ఫిన్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ, బయోడైవర్సిటీ పార్కు 24వ వార్షికోత్సవాన్ని వీఎంఆర్‌డీఏ సమన్వయంతో బుధవారం పెదవాల్తేరులో ఘనంగా నిర్వహించారు డైట్ భీమిలి, జెడ్పీహెచ్ స్కూల్ చంద్రంపాలెం, యూనిటీ డిగ్రీ కళాశాల, సమతా డిగ్రీ కళాశాల విద్యార్థులు, డీఎన్‌సీఎస్ సభ్యులు పార్కును సందర్శించారు. తూర్పు కనుమల్లో సీతాకోకచిలుకల సర్వే, సముద్ర తాబేళ్ల సంరక్షణపై అవగాహన కల్పించారు.అనంతరం జీవవైవిధ్య పరిరక్షణపై వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ డైరెక్టర్,డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జ్యోతికుమారి మాట్లాడుతూవిద్యార్థులు ఈ ఉద్యానవనాన్ని సందర్శించాలన్నారు. పాఠ్యాంశాల్లో దీనిని ప్రవేశపెట్టాలన్నారు. అనంతరం ఆర్‌సీడీ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ విద్యార్థులకు అరుదైన మొక్కలపై అవగాహన కల్పించారు. డీఎన్‌సీఎస్ సలహాదారులు కె.కామేశ్వరరావు, రవి, సుధాకర్, డీఎన్‌సీఎస్ కార్యవర్గ సభ్యులు జేడీ అరుదైన జపనీస్ చెర్రీ ప్రూనస్ సెర్రులాటా మొక్కను నాటారు. ప్రకృతి పరిరక్షణపై డాల్ఫిన్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ, బయోడైవర్శిటి పార్కు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం.రామమూర్తి అవగాహన కల్పించారు. కాగా జీవ వైవిధ్యం పర్యావరణ అధ్యయన యాత్రలో భాగంగా బయోడైవర్సిటీ పార్కును బుధవారం మధురవాడ శ్రీనివాస్ స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, గౌతంసాయి సభ్యులతో పాటు వంద మంది విద్యార్థులు సందర్శించారు.

ఎన్ఎస్‌టీఎల్‌లో ఘనంగా జాతీయ సైన్స్‌డే



సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

గోపాలపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ సైన్స్ డే వేడుకలను ఎన్ఎస్‌టీఎల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ అవినాశ్ చందర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో నాటి చరక, ఆర్యభట్ట వంటి శాస్త్రవేత్తలు సామర్థ్యాన్ని చాటారన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందిఅగ్రస్థానంలో నిలిచిన తొలి 25 సంస్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారని గుర్తుచేశారు. ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ సైన్స్ భారతీయుల నుంచి విడదీయరాని భాగమన్నారు. వికసిత భారత్ కోసం సైన్స్ అండర్ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువత అనే జాతీయ సైన్స్‌డే థీమ్‌కు ఎన్ఎస్‌టీఎల్ ప్రాధాన్యమిచ్చిందన్నారు. భారత నావికాదళానికి నీటి అడుగున ఆయుధాల అభివృద్ధిలో స్వదేశీ పరిజ్ఞానంతో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. సైన్స్‌డే-25 చైర్మన్ బోని రమేశ్‌బాబు మాట్లాడుతూ నౌకాదళ వ్యవస్థల అభివృద్ధి, రక్షణ దిగుమతును తగ్గించే దిశగా కృషి చేస్తుందన్నారు. అనంతరం ముఖ్య అతిథులు హైడ్రోడైనమిక్స్ రీసెర్చ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్-ఎనబుల్డ్ డేటా బేస్ జ్ఞాన్ జోష్‌ను ప్రారంభించారు. ఎన్ఎస్‌టీఎల్ సైంటిస్టు కె.ఉదయ్ ఆనంద్ చేసిన పరిశోధనకు గాను సిలికాన్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్లు డాక్టర్ హెచ్ఎన్ దాస్, రాజేశ్వరీదేవి, సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ జీవీ కృష్ణకుమార్, డాక్టర్ ఎస్కే పాణిగ్రాహి, యూనియన్ సభ్యులు, వర్క్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను నిత్యం పర్యవేక్షించండి: కలెక్టర్



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

వెంకోజీపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ పారిశుధ్య పనులను నిత్యం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్, జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నగర పర్యటన నేపథ్యంలో జోడుగుళ్ల పాలెం నుంచి గీతం కళాశాల, రుషికొండ ప్రాంతాల్లో బుధవారం కలెక్టర్ పర్యటించారు. జోడుగుళ్లపాలెం - రుషికొండ మార్గంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రోడ్లపై వ్యర్థాలను తొలగించాలన్నారు. గుంతలను పూడ్చించాలని సూచించారు. సెంటర్ మీడియన్‌లలో ఒరిగిన గ్రిల్స్‌నకు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కూడళ్లలో నేతల విగ్రహాలకు ఉన్న ముసుగులు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఐల్యాండ్లు, ప్రధాన జంక్షన్‌లలో మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఎండిపోయిన మొక్కలను తొలగించి కొత్తవి నాటాలని డీడీహెచ్ దామోదరరావుకు సూచించారు. పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా చెత్త సేకరణ, తరలింపు పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాంతర పనులు జరగకుంటే ప్రయాణం నరకమే

- విశాఖ - భోగాపురం పనులపై అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్న నేపథ్యంలో విశాఖ నుంచి విమానాశ్రయం చేరుకోవడానికి సమాంతరంగా రహదారులు, ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. అసెంబ్లీలో బుధవారం మాట్లాడుతూ, విశాఖపట్నంలో హనుమంతవాక జంక్షన్, మధురవాడ ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ ప్రజలకు నరకప్రాయంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనుకున్న సమయం కంటే ముందుగానే విమానాశ్రయం పూర్తవుతున్నందున రహదారుల విస్తరణ, కనెక్టింగ్ రహదారులు, ఫ్లైఓవర్లు, బీచ్ వెంబడి ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. విశాఖకు ప్రధానమైన మెట్రో రైలు ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని గుర్తుచేశారు. మెట్రోతో పాటు రహదారుల విస్తరణకు అవసరమైన భూముల సేకరణ ఎప్పుడు ప్రారంభించి, పనులు ఎప్పుడు చేపడతారనే అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని పురపాలక శాఖ మంత్రి నారాయణను కోరారు. ఉత్తరాంధ్రాకు గ్రోత ఇంజిన్ వంటి భోగాపురం విమానాశ్రయానికి సమాంతర మౌలిక వసతులు కల్పించకపోతే ట్రాఫిక్ సమస్యలు ఎక్కువవుతాయన్నారు.

వైభవంగా ఇగ్నో స్నాతకోత్సవం



విద్యార్థినికి పట్టా అందిస్తున్న ఆచార్య కె.రజనీ

ఎంవీపీ కాలనీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం 38వ స్నాతకోత్సవం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా జరిగింది. న్యూఢిల్లీలోని ఇగ్నో ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యా శాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆన్‌లైన్ ద్వారా విశాఖలోని ప్రసారం చేశారు. కాగా విశాఖలో జరిగిన కార్యక్రమానికి శ్రీకాకుళంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వ విద్యాలయం కులపతి ఆచార్య కె. రజనీ గౌరవ అతిథిగా పాల్గొని, విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించారు. ప్రాంతీయ కేంద్ర సీనియర్ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు సభాధ్యక్షత వహించారు. ఇగ్నో ఉప సంచాలకులు డాక్టర్ ఇ.కృష్ణారావు, పూర్వ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలు పాటించాలి



సదస్సులో పాల్గొన్న అధికారులు

సిరిపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : పురపాలక మంత్రిత్వ శాఖ ఇటీవల జారీ చేసిన 3,4,5 20 జీవోల మేరకు భవన నిర్మాణాలు, లేఅవుట్‌ల అభివృద్ధిలో నిబంధనలు పాటించాలని వీఎంఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డీసీపీ హరిదాసు, డీసీపీ రామోహన్, పీఓ మౌనిక తదితరులు ఆదేశించారు. బుధవారం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో డీటీసీపీ అధికారులు, ఎల్‌టీపీఎస్, ఇంజనీర్లు, ప్లానింగ్ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్త జీవోల్లో మార్గదర్శకాల్లో కొన్ని వెసులుబాట్లు కల్పించారని, లేఅవుట్‌కు 21 రోజుల్లో అనుమతి ఇవ్వాలన్నారు. నదులకు సమీపంలో అభివృద్ధి చేసే లేఅవుట్ల విషయంలో బఫర్ జోన్ 100 నుంచి 50 మీటర్లకు తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డీసీపీ హరిదాసు, డీసీపీ రామ్మోహన్, పీఓ మౌనిక, డీటీసీపీ ఆర్‌డీ పి.నాయుడు, పీసీపీఐఆర్ పీఓ చైతన్య, డీటీసీపీఓ నాయుడు, ఏపీఓ కిశోర్‌కుమార్, డీటీఈపీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావణి, జీవీఎంసీ ఏసీపీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సింహగిరి మాస్టర్‌ప్లాన్ మార్పు, చేర్పులపై అధ్యయనం

సింహాచలం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సింహగిరి మాస్టర్‌ప్లాన్‌లో మార్పు, చేర్పులపై టెక్నికల్ అడ్వైజరీ కమిటీ అధ్యయనం చేస్తోందని, కమిటీ సభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక సలహాదారు కొండలరావు అన్నారు. కమిటీ బుధవారం సింహగిరిపై చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకశాఖ ప్రణాళికలను భక్తుల అవసరాలకు అనుగుణంగా మలచుకుని కేంద్ర ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు యత్నిస్తున్నామన్నారు. క్షేత్రపాలకుడు బాలాత్రిపుర సుందరి సహిత త్రిపురాంతకస్వామి ఆలయాన్ని, గంగధార సమీపంలోని శ్రీసీతారామస్వామి దేవళాన్ని అభివృద్ధి చేయాలని సూచించామన్నారు. దుకాణ సముదాయం, లోవతోటలోని క్యూకాంప్లెక్స్ శిథిలావస్థలోని కేశఖండనశాల పాతభవనాన్ని, నూతనంగా నిర్మించదలచిన యాగశాల ప్రాంతాలను కమిటీ పరిశీలించింది. ఈ పర్యటనలో దేవదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప, పర్యాటకశాఖ ఈఈ రమణ, సింహాచల ఈఓ కె. సుబ్బారావు, ఈఈలు బి.రాంబాబు, డీజీ శ్రీనివాసరాజు, పలువురు ఏఈలు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ ఆభరణాల ఊరేగింపు



ఆభరణాలను ఊరేగిస్తున్న దృశ్యం

అల్లిపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అల్లిపురం 34వ వార్డు పరిధిలోని కెప్టెన్ రామారావు జంక్షన్ అచ్చియ్యమ్మపేటలో రేణుక యల్లమ్మ 25వ వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గౌరవ అధ్యక్షుడు పీలా వెంకట అప్పలనాయుడు ఇంటి వద్ద నుంచి అమ్మవారి ఆభరణాల ఊరేగింపు కార్యక్రమం మేళతాళాలతో జరిగింది. ఈ సందర్భంగా ఔత్సాహికులు వివిధ వేషధారణలతో అలరించారు. దేవాలయ ప్రాంగణం వద్ద విద్యుత్ దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వాసుపల్లి నారాయణ, పంపాన గణేష్,బొడ్డేటి ప్రసాద్, గనగళ్ల సత్య, కామేశ్వర శర్మ పాల్గొన్నారు.

గెడ్డల్లో చెత్త వేయొద్దు



మాధవధార గెడ్డను పరిశీలిస్తున్న జెడ్సీ రాము

మాధవధార, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 50వ వార్డు పరిధిలో చేపడుతున్న గెడ్డల నిర్వహణ పనుల్ని బుధవారం జోన్-5 జెడ్సీ బి.రాము పరిశీలించారు. వార్డులో ఇళ్ల నుంచి చెత్త సేకరణ విధానాన్ని తనిఖీ చేసిన ఆయన గెడ్డల్లో చెత్తలు పోగుపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పారిశుధ్య, జీవీఎంసీ సిబ్బందికి సూచించారు. పూడికలు పేరుకుపోకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో 50వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కూన వెంకటరావు, టీడీపీ విశాఖ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఎస్.వరప్రసాద్ పాల్గొన్నారు.

అలరించిన కవితలు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వేణు

సీతంపేట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సీతంపేట రాజేంద్రనగర్‌లోని ప్రిజం కళాశాల్లో సహృదయ సాహితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కవి సమ్మేళనం వైవిధ్యభరితమైన కవితలతో ఆహూతులను అలరించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రచయిత డాక్టర్ కె.జి.వేణు అధ్యక్షోపన్యాసం చేస్తూ కవిత్వానికి వస్తువు, అభివ్యక్తి రెండూ ముఖ్యమైనవన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా డాక్టర్ కేవీఎస్ మూర్తి, డాక్టర్ సూరపనేని విజయ కుమార్, డాక్టర్ డి.వి. సూర్యారావు తదితరులు మాట్లాడుతూ కవిత్వంలో విశేషాలు, ప్రముఖ కవుల రచనలు సమాజాన్ని ప్రభావితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ చిన సూర్యనారాయణ, కుప్పిలి భీమేశ్వరరావు, పీవీఆర్ కుమార్‌రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు గీత కార్మికుల మద్యం దుకాణాలకు లాటరీ

విశాఖపట్నం,మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గీతకార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలను గురువారం లాటరీ ద్వారా కేటాయించనున్నారు. జిల్లాలో 14 దుకాణాలకు 316 దరఖాస్తులు అందడంతో వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్‌లో కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో లాటరీ తీయనున్నట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ తెలిపారు. దరఖాస్తుదారులంతా అన్ని పత్రాలతో మధ్యాహ్నం రెండు గంటలకు వేదిక వద్దకు హాజరు కావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

... 5వ పేజీ తరువాయి

న్యూకాలనీ సాయిబాబా గుడి వద్ద చెట్టును ఢీకొన్నారు. ఈ ఘటనలో యశ్వంత్, సాయికుమార్‌లు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పరసలో ఉత్సాహంగాపాల్గొన్న యువకులు మృత్యువాత పడ్డారనే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, వారి స్నేహితులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. కంచరపాలెం ట్రాఫిక్ సీఐ దాశరథి నేతృత్వంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్.రాయువరం నుంచి నగరానికి వచ్చి...

ప్రమాదంలో మృతిచెందిన గొడుగు యశ్వంత్ కుమార్ కుటుంబ సభ్యులు ఎస్.రాయవరం నుంచి నగరానికి జీవనోపాధి నిమిత్తం వచ్చారు. సాయికుమార్ తండ్రి తిక్కవానిపాలెం సమీపంలో ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. సాయికుమార్, యశ్వంత్‌లు డీ మార్టు షాపింగ్ మాల్‌లో సరకులు డెలివరీ చేసే బాయ్స్‌గా పనిచేస్తున్నారు. యశ్వంత్‌కుమార్ తండ్రి గోపి, తల్లి జ్యోతి కూలిపనులతో జీవనం సాగిస్తున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు!

అక్రమంగా నిర్మించిన దిమ్మ తొలగించని వైనం



నక్కవానిపాలెం ఏడుగుళ్ల ముందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం సిమెంట్ దిమ్మ

సీతమ్మధార, మార్చి 5 (ఆంధ్రజ్యోతి):నక్కవానిపాలెం ప్రజల ఆరాధ్య దేవత ఏడుగుళ్ల ముత్యాలమ్మ ఆలయం ఎదుట రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలంలో ఒక భవన నిర్మాణానికి సంబంధించివిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సిమెంట్ దిమ్మను అక్రమంగా ఏర్పాటు చేశారు. ఈ దిమ్మపై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే ఏడుగుళ్ల, ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాలకు వచ్చిన భక్తులకు విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. దీన్ని గుర్తించిన గ్రామ కమిటీ, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడుగుళ్ల, ముత్యాలమ్మ ఆలయం వెనుక భాగంలో పెద్ద బహుళ అంతస్తుల భవనాన్ని కొద్ది సంవత్సరాల క్రితం నిర్మించారు. ఆ భవనానికి సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మను భవనానికి చాలా దూరంగా ఏడుగుళ్ల ఆలయం ఎదుట భక్తులు వచ్చే దారిలో ఏర్పాటు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో గ్రామ కమిటీ ప్రతినిధులు ఏపీఈపీడీసీఎల్ ఏఈ గోపినాధ్‌కి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఆ సిమెంట్ దిమ్మ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించలేదని, ఇప్పటి వరకు ఎవరూ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ఎటువంటి దరఖాస్తు చేయలేదని గ్రామ కమిటీకి తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు గ్రామ కమిటీ అభ్యంతరం తెలిపినందున అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు.

తొలగించరేం?

గ్రామకమిటీ ఇచ్చిన వినతిపత్రం పరిశీలించిన ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు స్పందించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని జీవీఎంసీ ఏసీపీని ఆదేశించారు. చాలా రోజులు అవుతున్నప్పటికీ జీవీఎంసీ జోన్-3 ఏసీపీ తనకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇంతవరకు ఆ దిమ్మ తొలగించకపోవడానికి కారణం అంతుపట్టడం లేదు. తెరవెనుక మంత్రాంగం నడుపుతున్నారేమోనని ప్రజలు అనుమానిస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు చేయడమేమిటని ప్రశ్నిస్తున్నారు. భక్తులు ఆలయానికి వెళ్లే దారిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ఉద్దేశించిన సిమెంట్ దిమ్మను తక్షణమే తొలగించాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

ఆహార నియమాలతో ఆరోగ్యం



సదస్సులో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ మంజుల

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో మహిళా సాధికారిత విభాగం, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ వుమెన్స్ స్టడీస్ సంయుక్తంగా బుధవారం విద్యార్థినులకు పీసీవోడీ, ఒబిసిటీ లపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల మాట్లాడుతూ మంచి ఆహార నియమాలు పాటించడం ద్వారా పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్ (పీసీవోడీ), ఊబకాయం (ఒబిసిటీ) వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచించారు. ప్రతిరోజు యోగాసన సాధన ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని పేర్కొన్నారు. యోగా థెరపిస్ట్ సీహెచ్.పుష్పలత మాట్లాడుతూ యోగా వలన కలిగే అనేక ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ ఎస్.అనురాధ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కె.ఎల్.శిరీషా, డాక్టర్ ఎల్.లావణ్య, డాక్టర్ బి.హైమావతి, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ గీతాంజలి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్మయి, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ వుమెన్స్ స్టడీస్ ప్రతినిధి డాక్టర్ కె.రవికుమార్ పాల్గొన్నారు.

డీఆర్ఎం తనిఖీలు



అధికార బృందంతో కలిసి యార్డును పరిశీలిస్తున్న డీఆర్ఎం లలిత్ బొహ్రా

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే మార్షలింగ్ యార్డులో డీఆర్ఎం లలిత్ బొహ్రా బుధవారం తనిఖీలు చేపట్టారు. రిసెప్షన్ యార్డు, డిస్పాచ్ యార్డు, ఓర్ ఎక్స్ఛేంజి యార్డులలో పర్యటించి సంబంధిత అధికారులతో పలు అంశాలను సమీక్షించారు. సరకు రవాణా నెట్‌వర్కుకు సంబంధించి కీలకపాత్ర పోషిస్తున్న మార్షలింగ్ యార్డులో అన్ని విభాగాల సమర్థతపై చర్చించారు. యార్డులలో మౌలిక సదుపాయాలు, భద్రత చర్యలు అత్యున్నత ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం రిసెప్షన్, డిస్పాచ్ యార్డులకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ క్యాబిన్‌ను తనిఖీ చేసి అక్కడి సిబ్బందితో వివిధ అంశాలపై సంభాషించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం



అతిథులతో జీఏఆర్ఎంఎఫ్‌సీ, గోల్డెన్ ఈగల్ ఆటగాళ్లు

విశాఖపట్నం స్పోర్ట్సు మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో వీఎఫ్‌సీ నిర్వహిస్తున్న 9ఎ సైడ్ సీనియర్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలను స్థానిక కార్పొరేటర్ వి.భాస్కరరావు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విశేష ఆదరణ ఉన్న ఫుట్‌బాల్ పోటీలకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి, స్పోర్ట్సు కోటాలో ఉద్యోగవకాశాలు కల్పిస్తే పూర్వ వైభవం వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుల్లిపల్లి ఆనందరావు, టోర్నీ నిర్వాహకులు సుధీర్, శివ, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు జరిగిన మ్యాచ్‌ల్లో మరిడిమాంబ ఎఫ్‌సి 2-0 గోల్స్‌తో టీసీఎఫ్‌ఏపై, జీఏఆర్ఎంఎఫ్‌సి 4-0 గోల్స్‌తో గోల్డెన్ ఈగల్‌పై, బ్లూ స్టార్ 2-0 గోల్స్‌తో లీడర్స్ ఎఫ్‌సిపై, శ్రీధర్ ఎఫ్‌సీ 2-0 గోల్స్ తేడాతో విజ్డిస్ ఎఫ్‌సీపై గెలుపొందాయి.

నేటి నుంచి నవగ్రహాల ప్రతిష్ఠ ఉత్సవాలు

మురళీనగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఏఎస్సార్ నగర్‌లోని శ్రీ ఉమా రామలింగేశ్వరాలయంలో నూతనంగా నిర్మించిన నవగ్రహాల ప్రతిష్ఠ ఉత్సవాలు మూడు రోజులు నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ పెద్దలు తెలిపారు. గురువారం నుంచి శనివారం వరకు ఉత్సవాలు చేపట్టనున్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు గణపతి పూజ ప్రతిష్ఠా సంకల్పం, క్షేత్ర పాలక మండపారాధన, నవగ్రహ మండపారాధన చేపట్టనున్నారు. 7న ఉదయం 8 గంటలకు వేద పారాయణ మండప పూజా కార్యక్రమాలు, దుర్గా హోమం నిర్వహిస్తారు. సాయంత్రం హోమం, నవగ్రహాలకు ధాన్యాభిషేకం, ఆలయ అభివృద్ధి, గ్రామ రక్ష కోసం అష్టలక్ష్మీ పూజల్లో ఏఎస్సార్ నగర్ గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పూలు, నూతన వస్త్రాలతో నవగ్రహ విగ్రహాలకు పూజలు చేస్తారు. శనివారం విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు జరుగుతాయి. మహా పూర్ణాహుతి, మహా సంప్రోక్షణ తర్వాత నవగ్రహ దర్శనం కల్పించనున్నట్లు గ్రామ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

బెస్ట్ ఫిజిక్ టోర్నీకి ఏయూ జట్టు



ఎంపికైన ఏయూ జట్టు సభ్యులతో క్రీడారంగ ప్రముఖులు

విశాఖపట్నం స్పోర్ట్సు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బెస్ట్ ఫిజిక్ చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టును బుధవారం ప్రకటించారు. కేరళలోని శ్రీ శంకరాచార్య యూనివర్సిటీ ఆఫ్ సాంస్క్రిట్‌లో జరిగే ఈ టోర్నీలో జీవీఎస్ఎస్.సత్య బాలాజీ, పొందర ఓం, కర్రా బాలు, పి.జశ్వంత్, డి.గోపీచంద్, కె. సాయి రామాచారి, పి.దుర్గాప్రసాద్, డి.సునీల్ ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ జట్టుకు బుల్లయ్య కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్‌వోడీ డాక్టర్ వై.శ్రీనివాస్ కోచ్ కమ్ మేనేజర్‌గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీ.పి.రాజశేఖర్ బుధవారం తన చాంబర్‌లో జట్టు సభ్యులను అభినందించి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయ రావు, వ్యాయామ విద్య క్రీడాశాస్త్ర సంచాలకుడు ఆచార్య ఎన్.విజయ్‌మోహన్, విభాగాధిపతి డాక్టర్ ఎ.పల్లవి, డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

18న జీవీఎంసీ బడ్జెట్ సమావేశం?

... 5వ పేజీ తరువాయి

ఎం.ఎన్.హరేంధిరప్రసాద్‌తో బుధవారం మేయర్ గొలగాని హరివెంకటకుమారి, అధికారులు చర్చించారు. ఈనెల 18న బడ్జెట్ సమావేశం ఏర్పాటుచేయాలనుకుంటున్నట్టు అధికారులు వివరించగా, ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఆలోగా జీవీఎంసీకి కొత్త కమిషనర్‌ను నియమిస్తే ఇబ్బంది లేదని, లేనిపక్షంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా తానే హాజరవుతానని స్పష్టంచేయడంతో అధికారులు బడ్జెట్ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభించారు. అలాగే ఈనెల 21న జీవీఎంసీ సర్వసభ్య సమావేశం (కౌన్సిల్) ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు. కార్పొరేటర్లంతా కౌన్సిల్ సమావేశంలో చర్చించేందుకు అవసరమైన అంశాలను పంపించాలని అధికారులు విజ్ఞప్తిచేశారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈనెల 18న బడ్జెట్ సమావేశం, 21న సర్వసభ్య సమావేశం జరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

మహిళలు హక్కులను కాపాడుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ నాయకురాలు ఎం.లక్ష్మి

సీతంపేట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అనేక ఉద్యమాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న మహిళల హక్కులను కాపాడుకోవలసిన సమయం ఆసన్నమైందని పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు ఎం.లక్ష్మి అన్నారు ద్వారకానగర్‌లోనిపౌరగ్రంథాలయంలో అంతర్జాతీయ శ్రామిక మహిళల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళలతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.లక్ష్మి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం ప్రతి మహిళ పోరాడాలని పిలుపునిచ్చారు. పురుషులు, మహిళలు సమానమేనని, అన్ని రంగాల్లో మహిళలు ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని తీసుకువచ్చి మహిళలు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాసే కుట్ర పన్నిందన్నారు. అందువల్ల మహిళలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇందిరా, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలనాగమ్మ, భారత నాస్తిక సమాజం జిల్లా కార్యదర్శి వై.నూకరాజు, పద్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మపూర్ రైలు తాత్కాలికంగా రద్దు

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఖుర్దా డివిజన్‌లో వివిధ కారణాల రీత్యా ఈ నెల 6, 7 తేదీల్లో విశాఖ-బ్రహ్మపూర్ ఎక్స్‌ప్రెస్‌ను (18526), తిరుగు ప్రయాణంలోని బ్రహ్మపూర్-విశాఖ ఎక్స్‌ప్రెస్‌ను (18525) ఈ నెల 7, 8 తేదీల్లో తాత్కాలికంగా రద్దు చేశామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

పాసింజర్ రైళ్ల గమ్యాల కుదింపు

సాంకేతిక కారణాల దృష్ట్యా విశాఖ-పలాస మధ్య రాకపోకలు సాగించే పాసింజర్ రైళ్లను తాత్కాలికంగా శ్రీకాకుళం రోడ్డు వరకు నడిచే విధంగా గమ్యాలను కుదించామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. దీంతో విశాఖ-పలాస పాసింజర్ (67289) రైలు ఈ నెల 9 నుంచి 16 మధ్య (శుక్ర, ఆదివారం మినహా) విశాఖ నుంచి శ్రీకాకుళం రోడ్డు వరకు, తిరుగు ప్రయాణంలోని పలాస-విశాఖ పాసింజర్ (67290) ఈ నెల 9 నుంచి 16 మధ్య (శుక్ర, ఆదివారం మినహా) శ్రీకాకుళం రోడ్డు స్టేషన్ నుంచి బయలుదేరి విశాఖ చేరుతుంది. శ్రీకాకుళం రోడ్డు, పలాస మధ్య రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశామన్నారు. విశాఖ-విజయనగరం పాసింజర్ (67257) రైలు ఈ నెల 9 నుంచి 16 వరకు (ప్రతి గురువారం మినహా), తిరుగు ప్రయాణంలోని విజయనగరం-విశాఖ పాసింజర్ (67258) ఈ నెల 9 నుంచి 16 వరకు (ప్రతి శుక్రవారం మినహా) యథావిధిగా విశాఖ-విజయనగరం మధ్య రాకపోకలు సాగించేలా పునరుద్ధరించామన్నారు.

దయాల్‌నగర్‌లో గూండారాజ్

... 5వ పేజీ తరువాయి

చదునుగా మారిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని తమ కుటుంబ సభ్యులకు వాటాలుగా పంచుకున్నారు. వారు నిర్మించుకున్న షెడ్/పాకలకు కరెంట్ మీటరుతోపాటు ఇంటి పన్ను అసెస్‌మెంట్‌లు జారీ అయిపోయాయి. అలాంటివారిలో కొందరు కాలక్రమేణా తమ షెడ్/పాకలను తొలగించి ఆ స్థానంలో పక్కా ఇళ్లను నిర్మించుకోవడం మొదలుపెట్టారు. వారిని చూసి ఇతర ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో ఉండేవారు, పనులకోసం గాజువాక వచ్చినవారు కొండవాలులో ఆక్రమిత స్థలాలను నామమాత్రపు ధరకు కొనుగోలు చేసుకుని షెడ్లు నిర్మించుకోవడం పెరిగింది. అదంతా ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉండడంతో రెవెన్యూశాఖ అధికారులు అప్పుడప్పుడు వెళ్లి ఆక్రమణలను తొలగిస్తుండేవారు. నివాసాలు ఏర్పాటుచేసుకున్నవారు వారిని ఏదోరకంగా మేనేజ్ చేసుకుంటూ వస్తున్నారు. అయితే 2019 ఎన్నికల తర్వాత దయాల్‌నగర్ కొండపై పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వైసీపీ నేత కుమారుడు కొండపై పెత్తనం చేయడం మొదలుపెట్టారు. కొండపై అంతా ప్రభుత్వ భూమి కావడంతో అక్కడ నిర్మాణాలు చేసుకోవాలంటే ఎవరైనా తనను కలవాల్సిందేనని హుకుం జారీ చేశారు. తనకు తెలియకుండా ఎవరైనా ఇల్లు నిర్మిస్తే జీవీఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులను ఉసిగొల్పి నిర్మాణపనులను అడ్డుకునేవారు. వంద గజాల స్థలంలో ఇల్లు కడుతున్నట్టయితే ఆ స్థలం కనీసం రూ.20 లక్షలు ఖరీదుచేస్తుంది కాబట్టి, అందులో సగం తనకు ఇవ్వాలని డిమాండ్ చేసేవారు. ఇవ్వకపోతే తన మనుషుల ద్వారా వారిని తన ఇంటికి పిలిపించుకుంటారు. ఇంట్లోకి ప్రవేశించే ముందు అతని మనుషులు బాధితుడి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని, లోపలకు పంపించి గేట్లు వేసేస్తారు. అర్ధరాత్రి వరకు అక్కడే నిర్బంధిస్తా. తనమాట వినకపోతే ఇల్లు కట్టుకోవడం పక్కనపెడితే, ప్రాణాలతో ఉండడం సాధ్యం కాదని బెదిరించడం, చేయి చేసుకోవడం చేస్తుండేవారు. దాంతో బాధితులు భయభ్రాంతులకు గురై ఆయన అడిగినంత ఇవ్వసాగారు.

గత నాలుగేళ్లలో రూ.పది కోట్లు వసూలు

దయాల్‌నగర్ కొండపై వైసీపీ నేత కుమారుడు గత నాలుగేళ్లలో దాదాపు రూ.పది కోట్లు వరకు వసూలు చేసినట్టు స్థానికులు చెబుతున్నారు. గత నాలుగేళ్లలో కొండపై నిర్మించిన ప్రతి ఇంటి నుంచి రూ.ఐదు లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ వసూలుచేసినట్టు ఆరోపిస్తున్నారు. నూకాలమ్మగుడి సమీపంలో సుమారు వంద గజాల స్థలాన్ని వేరొకరికి రూ.16 లక్షలకు స్వయంగా ఆయనే విక్రయించారని స్థానికులు చెబుతున్నారు.

బోర్‌వెల్స్‌లో పనిచేస్తున్న ఒక వ్యక్తి చాలాకాలం కిందట దయాల్‌నగర్ పెట్రోల్‌బంకు వెనుక కొండవాలులో షెడ్ వేసుకుని కుటుంబంతో నివాసం ఉంటున్నారు. షెడ్ స్థలంలో పక్కా ఇల్లు నిర్మించుకుంటుంటే హిట్లర్ (వైసీపీ నేత కుమారుడికి దయాల్‌నగర్ కొండ ప్రాంతవాసులు పెట్టుకున్న పేరు) అక్కడకు తన మనుషులతో వెళ్లి ఆ స్థలం విలువ రూ.20 లక్షలు ఉంటుంది కాబట్టి, తనకు రూ.పది లక్షలు ఇచ్చి నిర్మాణం చేసుకోవాలని పనులను అడ్డుకున్నారు.

బియ్యపువానిపాలెం సమీపంలో కొండవాలులో ఒక వ్యక్తి చాలా ఏళ్ల కిందట ఒకరి నుంచి రూ.ఆరు లక్షలకు 200 గజాల స్థలం కొనుక్కొన్నాడు. ఆ స్థలంలో ఇటీవల ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా హిట్లర్ అడ్డుకుని సగం తనకు ఇవ్వాల్సిందేనంటూ రెవెన్యూ అధికారుల ద్వారా నిర్మాణాన్ని నిలిపివేయించారు.

దయాల్‌నగర్ వాటర్‌ట్యాంక్ వద్ద సుమారు వంద గజాల స్థలాన్ని ఒక కుటుంబం సుమారు 15 ఏళ్ల నుంచి ఆధీనంలో ఉంచుకుంది. ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసేందుకు వారు సిద్ధపడగా, రెవెన్యూ అధికారులను పంపించి ఆ స్థలంలో నిర్మాణం చేయకూడదని బెదిరించారు. ఆ స్థలాన్ని హిట్లర్ తాజాగా వేరొకరికి రూ.10 లక్షలకు విక్రయించి ఇల్లు కట్టుకోవచ్చునని అభయం ఇవ్వడంతో బుధవారం నుంచి ఆస్థలంలో పనులు ప్రారంభించారు. కొండపై వాటర్‌ట్యాంక్ పక్కన ఒకరు ఇంటి నిర్మాణం ప్రారంభించగా వారిని తన ఇంటికి పిలిచి రూ.నాలుగు లక్షలు కప్పం ఇచ్చిన తర్వాత అనుమతిచ్చాడు. ఇల్లు నిర్మాణం పూర్తయిన తర్వాత గృహప్రవేశం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా, సదరు హిట్లర్ మళ్లీ ఇంటి యజమానిని పిలిచి తనకు మరో రూ.రెండు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తాను ఇంక ఇచ్చుకోలేనని ఇంటి యజమాని చేతులెత్తేయడంతో రెవెన్యూ అధికారులను, వార్డు ప్లానింగ్ సెక్రటరీని పంపించి కొత్తగా నిర్మించిన ఇంటిని పాక్షికంగా కూలగొట్టించడం విశేషం.

రిజిస్ట్రార్ కార్యాలయాలకు అద్దె కష్టాలు

... 5వ పేజీ తరువాయి

మారిపోవాలని అనుకున్నా...కొత్తగా ఎవరూ అద్దెకు ఇవ్వడానికి ముందుకురావడం లేదు. ప్రస్తుతం మధురవాడ కార్యాలయానికి నెలకు రూ.24 వేలు, ద్వారకానగర్ కార్యాలయానికి రూ.25 వేలు, గోపాలపట్నంకి రూ.57 వేలు, పెందుర్తికి రూ.48 వేలు, పెదగంట్యాడకు రూ.41 వేలు, సూపర్ బజారుకు రూ.1.25 లక్షలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి రూ.77 వేలు అద్దె చెల్లిస్తున్నారు. కొన్ని కార్యాలయాలకు 2023 మే నెల నుంచి అద్దెలు కట్టడం లేదు. మరికొన్నింటికి 2023 జూలై నుంచి అద్దెలు ఇవ్వలేదు. ఇంకో రెండు నెలలు ఆగితే రెండేళ్ల అద్దె బకాయి పడినట్టు అవుతుంది. జిల్లా మొత్తం చూసుకుంటే 2025 ఫిబ్రవరి నాటికి రూ.84 లక్షల బకాయిలు ఉన్నాయి.

ఆస్తి పన్ను కూడా బకాయి...

జిల్లాలో గాజువాక, భీమునిపట్నం కార్యాలయాలు సొంత భవనాల్లోనే నడుస్తున్నాయి. వాటికి ప్రతి ఆరు నెలలకు ఆస్తి పన్ను చెల్లించాలి. వాటికి కూడా నిధులు ఇవ్వడం లేదు. ఈ రెండు కార్యాలయాలకు కలిపి సుమారు రూ.15 లక్షల వరకు ఆస్తిపన్ను కట్టాల్సి ఉంది. జిల్లా అధికారులు అమరావతికి లేఖలు పంపుతున్నా పెద్దగా స్పందన కనిపించడం లేదు.

ఎనిమిది సార్లు ఆస్తిపన్ను పెంచారు... మీరు అద్దె పెంచరా?

పెందుర్తిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శానాపతి రామలక్ష్మి అనే ఆమె తన భవనంలో కొంతభాగం 2007లో అద్దెకు ఇచ్చారు. 2016లో ఒకసారి అద్దె పెంచారు. ఆ తరువాత ఇప్పటి వరకూ అద్దె పెంచలేదు. దీనిపై ఆమె సబ్ రిజిస్ట్రార్‌తో పాటు రెవెన్యూ శాఖ మంత్రికి రెండు రోజుల క్రితం లేఖ రాశారు. 2016 నుంచి ఇప్పటివరకూ ఆస్తి పన్ను ఎనిమిది సార్లు పెంచారని, అద్దె మాత్రం పెంచడం లేదని ఆరోపించారు. అద్దె బకాయిలు ఇవ్వడంతో పాటు అద్దె పెంచాలని, లేదంటే ఖాళీ చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. దీనినే నోటీసుగా భావించాలని పేర్కొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల కుదింపు!

... 5వ పేజీ తరువాయి

వందకు 30 మందిని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత మూడు రోజులుగా కాంట్రాక్టర్లను పిలిచి నేరుగా వారికే చెబుతున్నారు. మీ దగ్గర ఎంత మంది పనిచేస్తున్నారో చూసుకొని, అందులో వందకు 30 మంది చొప్పున ఆపేయాలని ప్లాంటు మానవ వనరుల విభాగం సూచించింది. ఎవరిని తీసేస్తారో మీ ఇష్టం...అని వారికే వదిలేసింది. ఈ నెల ఏడో తేదీన అందరికీ వేతనాల స్లిప్పులు ఇస్తారని, ఆ తరువాత కొత్త నెల స్లిప్పులు తయారవుతాయి కాబట్టి అప్పటికి కుదించిన కార్మికులే ఉండాలని స్పష్టంచేశారు. దాంతో సుమారు 2,500 మందిని తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంట్రాక్టర్లకు ఏమి చేయాలో అర్థం కాక యూనియన్ నాయకులతో సంప్రతిస్తున్నారు. కార్మికుల సంఖ్య తగ్గించాలని చాలా కచ్చితంగా చెప్పారని, ఆ మేరకే వేతనాలు ఇస్తామని తెలిపారని, తగ్గించక తప్పదని వాపోతున్నారు. ఇతర రాష్ట్రాల వారిని, తీసేసినా తిరగబడని వారిని గుర్తించి తొలి దశలో తప్పించాలని చూస్తున్నారు. ఈ విషయంలో కార్మిక సంఘ నాయకులు కూడా బయటకు మాట్లాడడం లేదు. ఇటీవల యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వడంతో పిలిచి చర్చలు జరిపింది. ఈ నెల 11న మరో సమావేశం ఉంది. ఈలోగానే కాంట్రాక్టు కార్మికులను తీసేయాలని చూస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులను భారీ సంఖ్యలో తగ్గిస్తే ప్లాంటులోని వివిధ విభాగాల్లో నిర్వహణ పనులు మరింత దిగజారిపోతాయని, ఏ పనీ సకాలంలో పూర్తి చేయడానికి అవకాశం ఉండదని అధికార వర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. స్టీల్‌ప్లాంటుకు ఆర్థిక సాయం చేయడం వరకే దృష్టిపెట్టిన ప్రజా ప్రతినిధులు...ఇతర అంశాలను పట్టించుకోవడం లేదు. తక్షణమే యాజమాన్య నిర్ణయాలపై స్థానిక ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటుచేసి, తగిన సూచనలు చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

బండారు చిట్టిబాబు మృతికి కళాకారుల సంతాపం

డాబాగార్డెన్స్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): లలిత సంగీతానికి జీవం పోసిన కళాకారుడు బండారు చిట్టిబాబు మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటని పలువురు కళాకారులు సంతాపం వ్యక్తం చేశారు. ఆకాశవాణి మొదటి శ్రేణి కళాకారుడిగా ఎంతో మందికి సంగీత జీవితాన్ని ప్రసాదించారన్నారు. ఆకాశవాణిలో వెయ్యికిపైగా లలిత గీతాలకు బాణీలు సమకూర్చిన బండారు చిట్టిబాబు కళాప్రవీణ తదితర అవార్డులు అందుకున్నారని గుర్తుచేసుకున్నారు. ఆయన కళా రంగానికి అందించిన సేవలు ఎన్నడూ మరవలేనివని కొనియాడారు. ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు కళాకారులు చెన్నా తిరుమలరావు, ఎం.వి.రాజశేఖర్, సీహెచ్.సత్యనారాయణ తెలిపారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న జితేంద్రశర్మ

దివ్యాంగులకు జీవనోపాధి కల్పించేందుకు కృషి

ఏపీ మెడ్‌టెక్ సీఈవో జితేంద్రశర్మ

గాజువాక, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడ్‌టెక్ జోన్ (ఏఎంటీజెడ్)లో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, సహాయక పరికరాలు ఉత్పత్తి చేయడమే కాకుండా అటువంటి వారి కోసం స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఏపీ మెడ్‌టెక్ సీఈవో జితేంద్రశర్మ పేర్కొన్నారు. బుధవారం మెడ్‌టెక్ జోన్‌లో ఇన్‌క్యూజివ్ దివ్యాంగజన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఐడియా) ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు పలు అంశాలపై సమగ్ర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, సీడ్ ఫండింగ్, మార్కెట్ మెలకువలు, దీర్ఘకాలిక మార్గదర్శకత్వాన్ని అందించడం కోసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగులను వ్యాపార యజమానులుగా, నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఐడియా సంస్థ సీఈవో మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సుదర్శన హోమం


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

వేపగుంట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నాయుడుతోట రవినగర్ శేషాద్రి కొండపై ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి విశేషంగా అలకంరించిన శ్రీవారికి గరుడసేవ, లక్ష్మీతులసీ పూజ, యాగశాలార్చన, తదితర పూజాది కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో ఆరోగ్యప్రాప్తి, శత్రు విజయాన్ని కాంక్షిస్తూ సుదర్శన హోమాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. సుజాతానగర్‌కు చెందిన నృత్యాంజలి స్పిరిట్యువల్ ఆర్ట్స్ అకాడమీ ప్రదర్శించిన భరతనాట్యం, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ అర్చకులు భరద్వాజ్, శ్రీనివాస స్వామి, సారథి, ఆదినారాయణ, కృష్ణమూర్తి, శ్రీను, వర్మ, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **శబ్దం** : సంగం, శారద, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ- 2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక),
● **మజాకా** : శ్రీ వెంకటేశ్వర-1, రమాదేవి, శ్రీరామా, గోకుల్, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం),
● **డ్రాగన్** : జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి),
● **తండేల్** : శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, నరసింహ (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ)
● **సంక్రాంతికి వస్తున్నాం** : మెలోడి, జగదాంబ, కాంతి, శ్రీనరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
● **డాకు మహారాజ్** : శరత్, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), గణేష్, సప్తగిరి (తగరపువలస)
● **గేమ్ ఛేంజర్** : మెలోడి, సంగం, కామేశ్వరి, కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 14, వంకాయలు (తెలుపు) 28, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 44, పచ్చిమిర్చి 26, కాకరకాయలు 40, బీరకాయలు 54, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 18, క్యాబేజీ 12, క్యారెట్ 28 దొండకాయలు 34, బంగాళదుంపలు 15, అరటికాయ (పె) 6, అల్లం (పాతది) 50, బరబాటి 36, మునక్కాడలు (కిలో) 60, ముల్లంగి 2, నిమ్మకాయలు (కిలో) 90, బద్దచిక్కుడు 34, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 110, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 36, కీరదోస 32, కాప్సికమ్ 38, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 38 చిలగడదుంపలు 40, కంద 64, దేముడుచిక్కుడు 60, గోరుచిక్కుడు 36, కూరపెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్ద కట్ట) 15, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 22, మామిడి అల్లం 64, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	435
విజయనగరం	439
శ్రీకాకుళం	439

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	95
లైవ్ ధర	115
విత్ స్కిన్	200
స్కిన్‌లెస్	210

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఎంపీ ఎం.శ్రీభరత్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్

కూర్మన్నపాలెం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళలంతా పారిశ్రామికవేత్తలుగా ఎదిగినప్పుడే కేంద్ర, కేంద్ర ప్రభుత్వాలు మరింతగా ప్రగతిపథంలో పయనిస్తాయని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. 88వ వార్డు పరిధి వైజాగ్ ప్రొఫైల్స్ గ్రూప్ గ్రీన్ సిటీ క్లబ్ హౌస్‌లో బుధవారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహించిన మెగా ఎంఎస్ఎంఈ అవుట్ రీచ్ క్యాంప్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా రాణించేందుకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వాలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలకు రుణాల మంజూరు విషయంలో యూనియన్ బ్యాంకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవన్నారు. మహిళలంతా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదిగి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని శ్రీభరత్ పేర్కొన్నారు. ముంబైకు చెందిన యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ బిజూ వాసుదేవన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో విశాఖలో నారీ శక్తి బ్రాంచిని ప్రారంభించామన్నారు. తమ బ్యాంక్ ద్వారా రుణాలు తీసుకుని అభివృద్ధి చెందడంతో పాటు త్వరగా రుణాలను చెల్లించాలని వినియోగదారులను కోరారు. అనంతరం పలువురు మహిళలకు రుణాల చెక్కులను అందజేసారు. కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్లు షాలిని మీనన్, ఆదిశేషులు, రీజనల్ హెచ్‌ఆర్ నరసింహకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు లేని సమాజానికి కృషి చేయాలి

జిల్లా సివిల్ కోర్టు న్యాయమూర్తి వెంకటశేషమ్మ


కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటశేషమ్మ

గోపాలపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు లేని సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా సివిల్ కోర్టు న్యాయమూర్తి వెంకటశేషమ్మ పిలుపునిచ్చారు. బాలల లైంగిక నేరాల నుంచి రక్షణ (పోక్సో) చట్టంపై బుధవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ బాలలపై లైంగిక దాడులు జరగకుండా పాఠశాల స్థాయి నుంచే ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. బాలలు లైంగిక నేరాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తను వివరించారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి తల్లిదండ్రులు, పాఠశాలలు, వివిధ సంఘాల పాత్రను తెలియజేశారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష జేసీడీవో ఖలీఫా బేగం, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం నాగేంద్ర జోగి, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టీఎల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు


సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

గోపాలపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ సైన్స్ డే వేడుకలను ఎన్ఎస్‌టీఎల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ డాక్టర్ అవినాశ్ చందర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో నాటి చరక, ఆర్యభట్ట వంటి శాస్త్రవేత్తలు మన సామర్థ్యాన్ని చాటారన్నారు. ప్రపంచంలో సాంకేతికంగా అభివృద్ధి చెంది అగ్రస్థానంలో నిలిచిన తొలి 25 సంస్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారని గుర్తు చేశారు. ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ సైన్స్ భారతీయుల నుంచి విడదీయరాని భాగమని, గణితశాస్త్ర పితామహుడు ఆర్యభట్ట నుంచి నేటి తరం శాస్త్రవేత్తల వరకు చేస్తున్న పరిశోధనలే ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. వికసిత భారత్ కోసం సైన్స్ అండర్ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువత అనే జాతీయ సైన్స్‌డే థీమ్‌కు ఎన్ఎస్‌టీఎల్ ఎంతో సముచితమైనదన్నారు. భారత నావికాదళానికి నీటి అడుగున ఆయుధాల అభివృద్ధిలో స్వదేశీ పరిజ్ఞానంతో ఎన్ఎస్‌టీఎల్ ఎంతో కీలక పాత్ర పోషిస్తూ స్వావలంబన దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సైన్స్‌డే-25 ఛైర్మన్ బోని రమేశ్‌బాబు మాట్లాడుతూ ఎన్ఎస్‌టీఎల్ అవిశ్రాంత ప్రయత్నాలతో నౌకాదళ వ్యవస్థల అభివృద్ధి, రక్షణ దిగుమతును తగ్గించే దిశగా కృషి చేస్తుందన్నారు. అనంతరం ముఖ్య అతిథులు హైడ్రోడైనమిక్స్ రీసెర్చ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్-ఎనబుల్డ్ డేటా బేస్ జ్ఞాన్ జోష్‌ను ప్రారంభించారు. ఎన్ఎస్‌టీఎల్ సైంటిస్టు కె.ఉదయ్ ఆనంద్ చేసిన పరిశోధనకు గాను సిలికాన్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అలాగే ఎన్ఎస్‌టీఎల్‌లో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత సీవీ రామన్ చిత్రపటానికి ముఖ్యఅతిథితో పాటు ఎన్ఎస్‌టీఎల్ సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌టీఎల్ అసోసియేట్ డైరెక్టర్లు డాక్టర్ హెచ్ఎన్ దాస్, రాజేశ్వరీదేవి, సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ జీవీ కృష్ణకుమార్, డాక్టర్ ఎస్కే పాణిగ్రాహి, ఎన్ఎస్‌టీఎల్ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు, వర్క్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వద్దు

ఇంటక్ ప్లాంట్ అధ్యక్షుడు పీవీ రమణమూర్తి

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఉక్కు ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా జీతాల కోసం ఎదురు చూసే పరిస్థితి ఏర్పడిందని, కార్మికుల జీతాల చెల్లింపులో యాజమాన్యం నిర్లక్ష్యం తగదని ఇంటక్ ప్లాంట్ అధ్యక్షుడు పీవీ రమణమూర్తి అన్నారు. ప్లాంటులో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ఇబ్బందులను యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్లాంట్ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం భావ్యం కాదన్నారు. సమావేశంలో నాయకులు బి.వరహాల బాబు, డి.సాహు, శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు అనంత పద్మనాభుని పెళ్లిరాట ఉత్సవం

పద్మనాభం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభుని క్షేత్రంలో ఈ నెల 9వ తేదీ నుంచి జరగనున్న కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం పెళ్లిరాట వేయనున్నట్టు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక కుంతీమాధవస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 9.30 గంటలకు వేదపండితుల ఆధ్వర్యంలో అనంతుని పెళ్లిరాట కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి కల్యాణోత్సవాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనవలసిందిగా కోరారు.

65వ వార్డులో చురుగ్గా పూడికతీత పనులు

పెదగంట్యాడ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 65వ వార్డు పరిధిలోని ప్రధాన కాలువలో పేరుకుపోయిన పూడికతీత పనులు చురుగ్గా సాగుతున్నాయి. బానోజీతోట, ప్రియదర్శినీ కాలనీ, వికాస్ నగర్ కాలనీలకు చెందిన ప్రధాన కాలువలో నెలల తరబడి చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలు పేరుకుపోవడంతో జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ సిబ్బంది ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్నారు. మురుగు తిష్ఠ వేయడంతో దోమలు వృద్ధి చెంది ఆయా ప్రాంతాల్లో విజృంభిస్తుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రజారోగ్యశాఖ సిబ్బంది పూడికతీత పనులు చేపట్టారు. ఈ పనులను కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు పర్యవేక్షిస్తున్నారు.

రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఎన్.ఎ.డి.జంక్షన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 90వ వార్డు పరిధిలో కొండవాలు ప్రాంతంమైన లక్ష్మీనగర్ ఎఫ్-బ్లాక్‌లో రూ.47 లక్షలతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు కార్పొరేటర్ బొమ్మిడి రమణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి డీఏవీ స్కూల్ నుంచి అమ్మవారి పాదాల కూడలి వరకు ఉన్న రోడ్డు గోతులమయంగా మారడంతో గ్రేటర్ నిధులతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గంగాధర్, మాణిక్యం, శ్రీను పట్నాయిక్, జి.వెంకటలక్ష్మి, జ్యోతి, దేముడమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో నూకేశ్‌కుమార్ మృతదేహం.. పక్కన ఫైల్ ఫొటో

బైక్‌పై వెళ్తున్న యువకుడిపై కత్తితో దాడి

- అనకాపల్లి మండలం కుంచంగి కూడలి వద్ద ఘటన
- తీవ్రగాయాలతో ఆస్పత్రికి తరలింపు
- అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారణ
- మృతుడి సొంతూరు బుచ్చెయ్యపేట మండలం కరక గ్రామం

కొత్తూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి మండలం కుంచంగి గ్రామ కూడలి వద్ద బుధవారం రాత్రి ఓ యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఇతనిని స్థానికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. ఈ సంఘటనకు సంబంధించి యువకుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలిలా వున్నాయి.

బుచ్చెయ్యపేట మండలం కరక గ్రామానికి చెందిన భీమవరపు నూకేశ్‌కుమార్ (28) విశాఖలోని డాక్‌యార్డులో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి ఎనిమిది గంటల వరకు స్వగ్రామంలో స్నేహితులతో గడిపాడు. అనంతరం బైక్‌పై అక్కడి నుంచి బయలుదేరాడు. సుమారు 9.30 గంటల సమయంలో నూకేశ్ కుమార్ స్నేహితులకు స్థానికులు ఫోన్ చేసి కుంచంగి వద్ద జరిగిన ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడని చెప్పారు. వారు వచ్చే లోగా స్థానికులు 108 అంబులెన్స్‌లో నూకేశ్‌కుమార్‌ను అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. కొద్దిసేపటి తరువాత ఆస్పత్రికి చేరుకున్న తల్లిదండ్రులు శ్రీను, ఉమ, బంధువులు.. నూకేశ్‌కుమార్‌ను పరిశీలించగా గొంతు వద్ద కత్తితో నరికినట్టు బలమైన గాయం కనిపించింది. రోడ్డు ప్రమాదం కాదని, ఎవరో కత్తితో దాడి చేసి హత్య చేశారని వారు ఆరోపించారు. నూకేశ్‌కుమార్‌కు భార్య, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న అనకాపల్లి రూరల్ సీఐ అశోక్‌కుమార్ ఆస్పత్రికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.


ఫ్లాష్‌మాబ్‌ను తిలకిస్తున్న విద్యార్థులు


ఫ్లాష్‌మాబ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

ఉత్సాహంగా ఉమెన్స్ డే ఫ్లాష్ మాబ్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ విద్యార్థులు బుధవారం ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం లా కళాశాల ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాదిగా విద్యార్థులు హాజరయ్యారు. సమాజంలో స్త్రీ పాత్ర, మహిళలను గౌరవించే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

-విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి


ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్న దృశ్యం



కూర్మన్నపాలెంలోని దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

14న అన్ని జిల్లాలలో ర్యాలీలు, ధర్నాలు

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ

కూర్మన్నపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ఈ నెల 14న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ర్యాలీలు, దర్నాలు చేయనున్నట్టు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1483వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని సెయిల్‌లో విలీనం చేస్తున్నట్టు కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామి ప్రకటించాలన్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన స్టీల్‌ప్లాంటుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు ఊపిరి పోయాలని కోరారు. ప్లాంటుకు సొంత గనులు కేటాయిస్తేనే పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నీరుకొండ రామచంద్రరావు, జె.రామకృష్ణ, వరసాల శ్రీనివాసరావు, రాజబాబు, ఎన్.రామారావు, కె.శ్రీనివాసనాయుడు, వేంకటేశ్వరరావు, జి.గోపి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద రహిత స్టీల్‌ప్లాంటే లక్ష్యం

ఇన్‌చార్జి సీఎండీ ఏకే సక్సేనా


కార్యక్రమంలో మాట్లాడుతున్న సక్సేనా

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రమాద రహిత స్టీల్‌ప్లాంటే తమ లక్ష్యమని ఇన్‌చార్జి సీఎండీ ఏకే సక్సేనా అన్నారు. ఉక్కు కర్మాగారంలోని ఎల్అండ్‌డీసీ సెంటర్‌లో మంగళవారం రాత్రి 54వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సక్సేనా మాట్లాడుతూ భద్రతా నియామావళిని పాటిస్తే ప్రమాదాలు జరగవని, తద్వారా ప్లాంట్ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రత విషయంలో రాజీ పడకూడదని, భద్రతతోనే ప్లాంట్ ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. భద్రత విషయంలో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఎకె.బాగ్చీ, ఎస్‌సీ పాండే, గణేశ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జామి ఎల్లారమ్మ జాతరకు ప్రత్యేక బస్సులు

వేపగుంట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లాలోని జామి ఎల్లారమ్మ జాతరకు ప్రత్యేకంగా మూడు బస్సులు నడుపుతున్నట్టు ఆర్టీసీ సింహాచలం డిపో మేనేజర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు గురువారం రాత్రి 7 నుంచి 8 గంటల మధ్యలో విశాఖ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమయ్యి జామి చేరుకుంటాయన్నారు. ఎల్లారమ్మ జాతర జరగనున్న గురు, శుక్రవారాల్లో ఈ బస్సులు నడుస్తాయన్నారు. ఎస్.కోట ఎమ్మెల్యే కె.లలితకుమారి విజ్ఞప్తి మేరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని, ఆదరణ బాగుంటే ఏటా నడిపేందుకు చర్యలు చేపడతామని రాజశేఖర్ పేర్కొన్నారు.

టిడ్కో గృహ సముదాయాల్లో వసతులు కల్పించాలి

ఏపీడీవోకు వినతిపత్రం అందజేసిన సీపీఐ నాయకులు


ఏపీడీవో గంగాధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

గాజువాక, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): టిడ్కో గృహ సముదాయాల్లో వసతులు కల్పించాలని కోరుతూ ఏపీడీవో గంగాధర్‌కు సీపీఐ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. గాజువాక జోనల్ కార్యాలయంలో అధికారులను కలిసి సమస్యలను విన్నవించారు. కొంతమంది నగదు చెల్లించినప్పటికీ ఇంకా గృహాలను కేటాయించ లేదన్నారు. ప్రధానంగా కేటాయింపులు చేసిన వారికి కూడా ఇంకా ఇళ్ల తాళాలు ఇవ్వలేదని, ఆయా గృహ సముదాయాల్లో కనీస సౌకర్యాలు లేవని వివరించారు. కార్యక్రమంలో నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, అప్పలరాజు, భాస్కరరావు, నాగేశ్వరరావు, తదితరులున్నారు.

10న తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన

మల్కాపురం: పట్టణ పేదలకు మూడ సెంట్లు, గ్రామీణ ప్రాంతాల వాసులకు రెండు సెంట్ల చొప్పున స్థలాలు కేటాయించాలని కోరుతూ ఈ నెల 10న ములగాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేయనున్నట్టు సీపీఐ నాయకులు తెలిపారు. మల్కాపురం గ్రామ మండలిలో పలువురు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పేదలకు సెంటున్నర స్థలం ఇచ్చినప్పటికీ చాలామంది ఇళ్లను కట్టుకోలేకపోయారని, అందువల్ల సీఎం చంద్రబాబు పేదలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. నాయకులు సూరిబాబు, కనకరాజు, కామేశ్వరరావు, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

మల్కాపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మల్కాపురం సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల ఏడో తేదీన నిర్వహణ పనులు చేపడతున్నందున ఆ రోజు ఉదయం ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ జోన్-2 ఈఈ టీకే నాయుడు తెలిపారు. ఈ కారణంగా యారాడ గ్రామం, లైట్ హౌస్, రాడర్ కేంద్రం, ఎంఎస్ఆర్ బిల్డింగ్, ఎయిర్‌పోర్టు అథారటీస్, గాంధీగ్రామ్, క్రాంతినగర్ ఏరియా, మల్కాపురంలోని గుల్లవీధి, హరిజనవీధి, ఇండస్ట్రియల్ కాలనీ-1, కాలనీ 2, జాలరివీధి, పల్లెవీధి, శెట్టిబలిజవీధి, నగరాలవీధి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సబ్ స్టేషన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించే అవకాశం

విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం మల్కాపురం సబ్ స్టేషన్‌లో బిల్లులు చెల్లించుకునే అవకాశం కల్పిస్తునట్టు ఏపీఈపీడీసీఎల్ జోన్-2 ఈఈ టీకె నాయుడు తెలిపారు. నెలలో మూడు రోజుల పాటు అనగా 7,14,24 తేదీల్లో మల్కాపురంలోని సబ్ స్టేషన్ (విద్యుత్ శాఖ కార్యాలయం)లో బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నగదు కట్ అయిందంటూ ఎస్‌బీఐ ఖాతాదారుల ఆందోళన

మల్కాపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మల్కాపురం బ్రాంచికి చెందిన పలువురు ఖాతాదారులు తమ అకౌంట్లలో నగదు కట్ అయిందంటూ బ్యాంక్ మేనేజర్ వద్ద బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. తమ బ్యాంక్ అకౌంట్ల నుంచి వేలాది రూపాయలు ఎందువల్ల కట్ అయిందంటూ బీఎం వద్ద సుమారు యాభై మంది ఖాతాదారులు ఆందోళన వెలిబుచ్చారు. తాము ఎక్కడా ఎటువంటి రుణాలు తీసుకోలేదని, అయినా తమ అకౌంట్ల నుంచి నగదు ఎందుకు కట్ అయిందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. దీంతో బ్రాంచి మేనేజర్ ఎవరెవరి అకౌంట్ల నుంచి ఎంత కట్ అయిందో తెలుపుతూ లేఖలు ఇస్తే తాను బ్యాంక్ మెయిన్ బ్రాంచికి వాటిని పంపి నగదు ఎందుకు కట్ అయిందో తెలుసుకుంటానని బదులివ్వడంతో అందరూ శాంతించారు.

బెరా టెస్ట్‌కు పాట్లు!

పెన్షన్ల వెరిఫికేషన్‌లో భాగంగా ఈఎన్‌టీ ఆస్పత్రికి తాకిడి

- ఏకైక మెషీన్‌తోనే పరీక్షల నిర్వహణ
- రోజుకు ఐదుకు మించి చేయలేని పరిస్థితి
- సుదూర ప్రాంతాల నుంచి నిత్యం తిరుగుతున్నామని పెన్షన్‌దారుల ఆవేదన


నగరంలోని ఈఎన్‌టీ ఆస్పత్రి

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఈఎన్‌టీ ఆస్పత్రిలో బెరా టెస్ట్ చేయించుకునేందుకు వచ్చే రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొద్దిరోజులుగా ఈ పరీక్ష చేయించుకునేందుకు వస్తున్న వారి సంఖ్య పెరుగుతుండడంతో ఆస్పత్రి సిబ్బందిపైనా ఒత్తిడి పడుతోంది. సాధారణంగా బ్రెయిన్‌స్టెమ్ ఎవోక్డ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ (బెరా) టెస్ట్‌ను చిన్నారుల్లో వినికిడి సమస్యను నిర్ధారించేందుకు చేస్తుంటారు. కొన్నిసార్లు పెద్దలకు శస్త్రచికిత్సల నిర్వహణలో అవసరమవుతుంది. ఈ పరీక్ష వినికిడిని నిర్ధారించి స్పష్టమైన ఫలితాన్ని అందిస్తుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వినికిడి సమస్యతో బాధపడుతూ పెన్షన్లు పొందు తున్న వారికి ఈ పరీక్ష నిర్వహించాలని నిర్ణయిం చింది.

రాష్ట్రంలో పెన్షనర్ల జాబితాలో అనర్హులు ఉన్నారన్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. రీ వెరిఫికేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రత్యేకంగా పెన్షన్ రీ వెరిఫికేషన్ శిబిరాలను ఏర్పాటు చేసింది. దీంతో అనుమానిత కేసులను ఆయా ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఇలా వినికిడి సమస్యతో బాధపడుతున్న వారంతా పెదవాల్తేరులోని ఈఎన్‌టీ ఆస్పత్రికి వస్తున్నారు. వీరికి బెరా టెస్ట్ చేయాల్సి ఉంటుంది. ఇక్కడి వైద్యులు పరీక్ష నిర్వహించిన అనం తరం సమస్య తీవ్రతను నిర్ధారిస్తారు. దీనిని బట్టి సదరు పెన్షనర్ అర్హుడా.? కాదా.? తేలుస్తారు. అయితే, ఇక్కడే ఇబ్బంది ఎదురవుతోంది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ప్రతి వారం 60 మందికిపైగా పెన్షనర్లు ఈ టెస్ట్ కోసం వస్తున్నారు. ఇక్కడ వారందరికీ పరీక్షలు నిర్వహించ లేని పరి స్థితి నెలకొంది. ఒకే ఒక్క మెషీన్ ఉండడం.. ఒకొక్కరికీ పరీక్ష నిర్వహించేందుకు కనీసం గంట పడుతుండడంతో రోజులో ఐదారుగురికి మించి పరీక్షలు చేయలేని స్థితి. దీంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు మళ్లీ రావాల్సి వస్తోంది.

ఒకే పరికరంతో పరీక్షలు..

ఆస్పత్రిలో ఒకే ఒక్క మెషీన్ ఉంది. దీనిపై రోజుకు ఐదు నుంచి ఆరుగురికి మించి పరీక్షలు చేయలేని పరిస్థితి. ఒకవైపు ఆస్పత్రికి వచ్చే చిన్నారులకు వినికిడి సమస్యను నిర్ధారించేందుకు ఇదే పరీక్ష చేయాలి. ఈ ఫలితాన్ని బట్టి కాంక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు చేస్తారు. రోజుకి ఇద్దరు, ముగ్గురు చిన్నారులకు ఈ పరీక్షలు చేయాలి. దీనికి అదనంగా పది మంది వరకు పెన్షనర్లు వస్తున్నారు. వీరందరికీ పరీక్ష నిర్వహించడం సిబ్బందికి తలకు మించిన భారంగా మారుతోంది.

బైక్‌పై సె(హె)ల్ ఫోన్!



సెల్‌ఫోన్‌తో ప్రయోజనాలెలా ఉన్నా సరిగా వాడకుంటే జీవితాలు అతలాకుతలమవుతాయి. వాహనం నడుపుతున్నపుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదన్నది నిబంధన. కానీ ఏం కాదులే అనే నిర్లక్ష్యం ప్రమాదాల బారిన పడేస్తుంది. ఎంవీపీకాలనీ ఉషోదయ జంక్షన్ వద్ద ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై ముందు ఒక చిన్నారిని, వెనుక మరో చిన్నారిని కూర్చోబెట్టుకుని, హెల్మెట్ లేకుండా సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కింది. ఫోన్‌లో లీనమైన వ్యక్తి చిన్నారులున్నారన్న కనీస స్పృహలేకుండా వాహనం నడపడం చూసినవారికి ఆగ్రహం తెప్పించింది.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

అప్పన్న హుండీ ఆదాయం రూ.1.85 కోట్లు


హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు

సింహాచలం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామికి భక్తులు ఆలయ హుండీలలో సమర్పించిన కానుకల ద్వారా రూ.185 కోట్లు సమకూరింది. ఈవో కె.సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం పరకామణి కేంద్రంలో హుండీలను తెరిచి లెక్కించారు. దేవదాయశాఖ ప్రతినిధులు మూర్తి, శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. ఇందులో రూ.1,85,22,270 నగదు, 86 గ్రాముల స్వర్ణం, 8.450 కిలోల రజితం రజితం ఆభరణాల రూపంలో వచ్చింది. 63 అమెరికన్, 30 ఇంగ్లాండు, 9 సింగపూర్ డాలర్లు, 26 మలేషియా రింగిట్స్, 15 యూఏఈ దీరమ్స్, 10 ఖతార్ రింగిట్స్ ఖజానాకు లభించింది. డిప్యూటీ ఈఓ సింగం రాధ, ఏఈఓలు, పర్యవేక్షణాధికార్లు, ఎస్‌వీఎల్ఎస్ వాకర్స్‌క్లబ్, శ్రీహరి సేవా సత్‌సంఘ్ సేవకులు పాల్గొన్నారు.

స్వామి ఆభరణాల నిగ్గు తేలుస్తా : ఈవో

సింహాచలం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామికి దాతలు సమర్పించిన రజిత, స్వర్ణ ఆభరణాలో వ్యత్యాసాల నిగ్గు తేలుస్తానని విచారణ కమిటీ ప్రతినిధి, దేవస్థానం ఈవో కె.సుబ్బారావు తెలిపారు. కడప బ్రహ్మంగారి మఠానికి చెందిన ప్రభాకరాచారి అప్పన్నకు దాతలిచ్చిన ఆభరణాల తూనికల్లో తేడాలున్నాయని, కొన్ని నకిలీలు పెట్టారని, మరికొన్ని కనిపించలేదని దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణాధికారిగా ఆర్జేసీ సుబ్బారావును నియమించారు. ఈ మేరకు దేవదాయశాఖ జ్యూవెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ పల్లంరాజుఅప్పన్న ఆలయ రికార్డులను, ఆభరణాలను తనిఖీ చేసి ప్రాథమిక నివేదికను అందజేశారు. దాని ఆధారంగా వారంరోజుల్లో ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని నియమించి నిజాలను నిర్ధారించనున్నట్టు ఈవో పేర్కొన్నారు.

యువత నైపుణ్యానికి ప్రాధాన్యమివ్వాలి

- నాస్కామ్ కెరీర్ ఫెయిర్‌లో ఎంపీ ఎం.శ్రీభరత్
- వేలాదిగా హాజరైన యువతీ యువకులు



నాస్కామ్‌కెరీర్ ఫెయిర్‌లో మాట్లాడుతున్న ఎంపీ ఎం.శ్రీభరత్

సాగర్‌నగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నైపుణ్యం లేకపోతే చేతిలో డిగ్రీపట్టా ఉన్నా గౌరవప్రదమైన ఉద్యోగాలు సాధించడం ప్రస్తుత రోజుల్లో యువతకు అవరోధంగా మారుతుందని గీతం అధ్యక్షుడు, ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థలతో కలసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహిస్తున్న కెరీర్ ఫెయిర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ఏటా లక్షలాదిమంది యువత బయటకు వస్తున్నప్పటికీ, వారిలో సరైన నైపుణ్యం లేక నిరుద్యోగులుగా మిగులుతున్నారన్నారు. కెరీర్ ఫెయిర్ ద్వారా ఏవిధమైన నైపుణ్యం పెంచుకోవాలో గ్రహించాలని, తద్వారా తమను తాము మెరుగుపరచుకుని విజయం సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉపాధి కోసం యువత ఇతర ప్రాంతాలకు వలస పోకుండా స్థానికంగా ఉద్యోగాలు లభించేలా ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఈ తరహా కెరీర్ ఫెయిర్ రాష్ట్రంలో ఇదే ప్రథమమని, కృత్రిమ మేధ వంటివి భవిష్యత్తులో యువత అవకాశాలను నిర్దేశిస్తాయన్నారు. ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా నైపుణ్యం మెరుగుపరచుకోవాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకునే అంశాలతో పాటు సీనియర్ విద్యార్థుల మార్గదర్శకం, పరిశ్రమల అవసరాలను గుర్తించడం కీలకమన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య అంతరాన్ని నాస్కామ్ వంటి సంస్థలు తగ్గించాలన్నారు. గీతం వైస్ చాన్సరల్ డాక్టర్ ఎరోలా డిసౌజా గీతం ప్రగతిని వివరించారు. నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్‌మిత్‌సింగ్ యువతలో నైపుణ్యం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ఎం.గంగాధరరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్ తదితరులు పాల్గొన్నారు.


కెరీర్ ఫెయిర్‌కు భారీ సంఖ్యలో హాజరైన విద్యార్థులు

రెండురోజుల పాటు జరిగే కెరీర్ ఫెయిర్‌లో పాల్గొనడానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 33,682 మంది తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. ఉదయం నుంచే పెద్దఎత్తున గీతం ప్రాంగణానికి తరలివచ్చారు. దాదాపు 50 కంపెనీల ప్రతినిధులు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు వీలుగా వివిధ విభాగాల్లో ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ సహాయ కేంద్రాలను, రిజిస్ట్రేషన్ డెస్కులను ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రిని కలిసిన 'గాదె'


సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు వైస్‌చైర్మన్ సీతంరాజు సుధాకర్ తదితరులు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదె శ్రీనివాసులునాయుడు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై త్వరలో అఖిలపక్ష సమావేశం

విశాఖపట్నం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలో ఆరుజిల్లాల ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బెవర సత్యనారాయణ తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక తేదీని, వేదికను ప్రకటిస్తామన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల న్యాయవాదులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి మద్దతు కూడగట్టామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులతో కలిసి ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి ఆరు జిల్లాల ప్రజాభీష్టాన్ని వివరించనున్నామన్నారు.

బ్లూఫ్లాగ్ పునరుద్ధరణకు సత్వర చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్


రుషికొండ బీచ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

సాగర్‌నగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ జరిగేలా యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన రుషికొండ బీచ్‌ను సందర్శించారు. పరిసరాలను పరిశీలించి అక్కడ పరిస్థితులను గమనించారు. పర్యాటకుల వాహనాల పార్కింగ్, కూర్చొని సేదతీరేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతాలను, పరిశుభ్రతా చర్యలను పరిశీలించారు. దుకాణ సముదాయాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ తదితర అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీచేశారు. పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులను సమకూర్చాలని, ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు మెరుగైన చర్యలు చేపట్టాలని, దుకాణ సముదాయాల నిర్వహణ, ఆహార పదార్థాల తయారీ, ధరల నియంత్రణ తదితర అంశాలపై పూర్తి పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆయన వెంట టూరిజం శాఖ ఇన్‌చార్జి ఆర్డీ జగదీష్, టూరిజం అధికారి దాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రైం... crime news

డివైడర్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్కాపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మల్కాపురం మారుతి సర్కిల్ సమీపంలో డివైడర్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించారు. విషయాన్ని కాంట్రాక్టర్‌కు తెలియజేశారు. అతడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ విద్యాసాగర్, ఎస్‌ఐ శ్యామలరావు మృతదేహాన్ని పరిశీలించి, క్లూస్‌టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. మృతుడు నల్లప్యాంట్, నల్ల టీ టీషర్ట్ ధరించి ఉన్నాడు. ఐదున్నర అడుగుల ఎత్తుంటాడు. రెండురోజుల క్రితమే మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు సీఐ 9440706023, ఎస్‌ఐ 8142819129 స్టేషన్ 0891 2577392 నంబర్లకు తెలియజేయాలన్నారు.

గాంధీనగర్‌లో యువకుడి ఆత్మహత్య

కంచరపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): చెట్టుకు ఉరేసుకుని ఒక యువకుడు మృతిచెందాడు. కంచరపాలెం మెట్టు గాంధీనగర్ క్వార్టర్స్‌కు చెందిన బత్తిన భానుప్రకాశ్ (20) చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. బుధవారం ఉదయం ఇంటి వెనుక ఉన్న చెట్టుకు ఉరేసుకున్నాడు. గమనించిన స్థానికులు, బంధువులు కంచరపాలెం పోలీసులకు సమాచారం అందించగా ఎస్‌ఐ సమీర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు మృతదేహాన్ని తరలించారు. మృతుడి తల్లిదండ్రులు కొండమ్మ, పైడిరాజు, సోదరుడు ఆనంద్ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అందివచ్చిన కుమారుడు ఇలా దూరమయ్యాడంటూ భోరున విలపించారు. సీఐ రవికుమార్ నేతృత్వంలో ఎస్‌ఐ సమీర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి


మహిళ మృతదేహం

డాబాగార్డెన్స్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ ఎదురుగా రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని మహిళ (70)ను మంగళవారం రాత్రి డీఎల్‌ఓ జంక్షన్ నుంచి హరిత జంక్షన్‌వైపు వెళ్తున్న ఓ వాహనం ఢీకొనడంతో మృతిచెందిందని టూ టౌన్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఢీకొన్న వాహనం ఏమిటన్నది తెలియలేదన్నారు. ఫొటోలో ఉన్న మహిళను ఎవరైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని టూ టౌన్ ట్రాఫిక్ పోలీసులు కోరారు.

మీడియా ప్రచార కార్యక్రమాలు బలోపేతం కావాలి

- పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి


సమావేశంలో మాట్లాడుతున్న పీఐబీ ఏపీ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి

డాబాగార్డెన్స్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆలిండియా రేడియో కేంద్రంలో బుధవారం 'ఇంటర్ మీడియా పబ్లిసిటీ కో-ఆర్డినేషన్ కమిటీ' సమావేశం జరిగింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి పీఐబీ ఏపీ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య మెరుగైన సమన్వయం, సమాచార మార్పిడితో పాటు కమ్యూనికేషన్‌లో అవాంతరాలు, ప్రతికూల వార్తలను తగ్గించేందుకు ఒక ఉమ్మడి వేదికను అందించేందుకు ఐఎంపీసీసీ సమావేశమైందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర మీడియా విభాగాలు, ప్రభుత్వ రంగ విభాగాలు వంటి ప్రతి సంస్థలో చేపడుతున్న వివిధ కార్యకలాపాలు, చొరవలను చాటి చెప్పడం కూడా ఈ సమావేశం లక్ష్యమన్నారు. వివిధ కార్యకలాపాల కోసం ప్రజలకు మీడియాను మరింత చేరువ చేయాలన్నారు. ఇందుకోసం నిర్దిష్ట ప్రాజెక్టులకు ప్రెస్‌టూర్‌ల వంటివి విలువైన విధానంగా ఉంటాయని సూచించారు. మీడియా యూనిట్లు, దూరదర్శన్, డీఐపీఆర్, ఎన్‌టీపీసీ, హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, ఇండియా పోస్ట్, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, ఆలిండియా రేడియో తదితర కేంద్ర ప్రభుత్వ విభాగాల అధిపతులు, ప్రతినిధులు ఐఎంపీసీసీ సమావేశంలో పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో జీవన విధానంలో పెనుమార్పులు

- చేతులు లేనివారికి ప్రొస్థటిక్ హ్యాండ్స్‌తో భరోసా
- సీపీ డాక్టర్ శంఖబ్రతబాగ్చి


కృత్రిమ చేతులు అమరుస్తున్న ఏఎంసీ విద్యార్థులు


కృత్రిమ చేతిని అమర్చే విధానాన్ని సీపీకి వివరిస్తున్న బాల సతీష్

మహారాణిపేట, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవన విధానంలో పెనుమార్పులు ఆవిష్కరిస్తుందని చెప్పటానికి ఎలక్ట్రానిక్ ప్రొస్థటిక్ చేతుల తయారీ ఒక నిదర్శనమని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఇనాలీ ఫౌండేషన్, సింధ్ పంచాయతీ విశాఖ చాప్టర్ సంయుక్తంగా రోటరీ క్లబ్ విశాఖ సేఫ్టీ కౌన్సిల్ సహకారంతో బుధవారం నౌరోజీ రోడ్డులోని సింధ్ భవన్‌లో ఉచిత ఎలక్ట్రానిక్ ప్రొస్థటిక్ హ్యాండ్ పరికరాలను పలువురికి అమర్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమిషనర్ బాగ్చి మాట్లాడుతూ ప్రమాదంలో చేతులు కోల్పోయినవారు ఎలక్ట్రానిక్ చేతులను అమర్చటం ద్వారా సాధారణ జీవితాన్ని కొనసాగించగలరన్నారు. విశాఖలో ఉచిత శిబిరం నిర్వహించటం అభినందనీయమని కొనియాడుతూ, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చేతులు లేని వారికి ఈ పరికరాల ద్వారా మేలు జరుగుతుందంటూ పేర్కొంటూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా విశాఖ సేఫ్టీ కౌన్సిల్ ప్రతినిధి బాల సతీష్ మాట్లాడుతూ సుమారు రూ.3 లక్షల విలువ చేసే ఎలక్ట్రానిక్ పరికరం అందిస్తున్నామని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన 50 మందికి ఈ పరికరాలు అందించామన్నారు. చేతులు లేని వారికి కొలతలు తీసుకొని, ఎలక్ట్రానిక్ చేతులు అమర్చే విధానంపై ఏఎంసీ విద్యార్థులకు అవగాహన కలిగించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు, ఏఎంసీ వైద్య విద్యార్థులు, నిర్వాహక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.